/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
02-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 182
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, బుధవారం, తిథి : పాడ్యమి ఉ.12.01 వరకు, నక్షత్రం: శ్రవణ, మ :12.58 వరకు, వర్జ్యం: సా.04.28-05.51 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.56-12.48 వరకు, రాహుకాలం: మ.12.22-01.58 వరకు




## మణిపూర్‌లో శాంతిభద్రతలే లేవు

యంత్రాంగం పూర్తిగా కుప్పకూలిపోయింది!

6వేల ఎఫ్ఐఆర్‌లు నమోదైతే.. ఏడుగురు అరెస్టా..?: సుప్రీం

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** మణిపూర్ మహిళలను వివస్త్రలను చేసిన ఊరిలో తిప్పిన ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో తీవ్ర జాప్యం జరిగిందని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. దర్యాప్తు నత్తనడకన సాగడంపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు.. 6వేల ఎఫ్ఐఆర్‌లు నమోదైతే కేవలం ఏడుగురిని అరెస్టు చేస్తారా? అని ప్రశ్నించింది. రాష్ట్రంలో శాంతి భద్రతలే లేవని.. అక్కడి రాజ్యాంగ యంత్రాంగం పూర్తిగా కుప్పకూలిపోయిందని వ్యాఖ్యానించింది. కేసులు దర్యాప్తు చేసే సామర్థ్యమూ మణిపూర్ పోలీసులకు లేదని

..మిగతా 2లో




వివరాలు.. 2లో

## పట్టువిడువని విపక్షం

ఉభయ సభలు వాయిదా

ఆగస్టు 8న 'అవిశ్వాసం'పై పార్లమెంట్‌లో చర్చ




వివరాలు.. 2లో

## శుక్ర గ్రహం మీదకు వెయ్యి మందిని పంపిస్తాం

ఓషన్‌గేట్ సహ వ్యవస్థాపకుడు

# ఎమర్జెన్సీ సేవలు మరింత పటిష్టం



నెక్లెస్ రోడ్డులో 466 వాహనాలు ప్రారంభించిన సీఎం కేసీఆర్

తెలంగాణలో మరిన్ని అంబులెన్స్‌లు

ఆశాల ఫోన్ బిల్లులు చెల్లిస్తామని హరీష్ రావు ప్రకటన

కరోనాను మించిన వైరస్ వచ్చినా తట్టుకుంటామని వెల్లడి

**ముఖ్యమంత్రికి ఆర్టీసీ ఉద్యోగుల కృతజ్ఞతలు**

**హైదరాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్):**

ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా ఎమర్జెన్సీ సేవలను రాష్ట్ర ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా వద్ద 466 అంబులెన్స్, అమ్మ ఒడి, పార్థివదేహాల తరలింపు వాహనాలను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్రావు మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో 204 అంబులెన్స్‌లు (108), 228 అమ్మఒడి, 34 హర్సె వాహనాలు ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు 75 లక్ష జనాభాకు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉండేదని ఇప్పుడు దాన్ని 75వేలకు తగ్గించినట్టు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. అంటే ప్రస్తుతం తెలంగాణలో 75 మంది జనాభాకు ఒక అంబులెన్స్ అందుబాటు ఉందన్నారు. 2014లో 321 అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటే ఇప్పుడు దాని సంఖ్యను పెంచినట్టు తెలిపారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో 466 అత్యవసర వాహనాలను ముఖ్యమంత్రి కేసీఆర్ జెండా ఊపి ప్రారంభించారు.

**ఆశ కార్యకర్తలకు సెల్ ఫోన్ బిల్లు: హరీశ్‌రావు**

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఆశాలకు తీపి కబురు అందించారు. వారి సెల్‌ఫోన్ బిల్లును ఇక ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. అలాగే నగరంలో స్మార్ట్ ఫోన్లు కొనిస్తామని ప్రకటించారు. ఆ శాల కృషి వల్ల ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరిగాయన్నారు. రాష్ట్రం రాక ముందు ప్రభుత్వ దవాఖానల్లో 30 శాతం ప్రసవాలు జరిగేవని, ఇప్పుడు ఆ శాఖ 70 శాతానికి పెరిగిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎన్నో ప్రైవేటు నర్సింగ్ హోంలు మూతపడ్డాయన్నారు. సర్కారు వైద్యంపట్ల ప్రజలకు నమ్మకం పెరిగిందని చెప్పారు. అమ్మఒడి వాహనాల ద్వారా ప్రతిరోజు 4వేల మంది గర్భిణులకు సేవలు అందుతున్నాయని చెప్పారు. అంబులెన్సులను డైనమిక్ పొజిషన్ చేయాలని అనుకుంటున్నామని వెల్లడించారు. అమ్మ ఒడి వాహనం ద్వారా రోజుకు 4 వేల మంది గర్భిణులకు, 108 ద్వారా రోజుకు 2 వేల మందికి సేవలు అందుతున్నాయని చెప్పారు. 108 ఉద్యోగులకు నాలుగు స్లాబులుగా వేతనాలు పెంచనున్నామని చెప్పారు. ఆరోగ్య రంగంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కరోనా కంటే పెద్ద జబ్బులు వచ్చినా రాష్ట్రం తట్టుకుంటుందని తెలిపారు. తెలంగాణ ఏర్పడే నాటికి 108 అంబులెన్సులు 316 ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 455కు పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. గతంలో లక్ష మందికి ఒక 108 వాహనం ఉంటే.. ఇప్పుడు 75 వేలకు ఒక వాహనం అందుబాటులోకి వచ్చిందన్నారు. గతంలో అంబులెన్స్ చేరుకునే సగటు సమయం 30 నిమిషాలు ఉంటే.. ఇప్పుడది 15 నిమిషాలకు

..మిగతా 2లో



## ఒకే వేదికపై మోదీ-పవార్..

'లోకమాన్య తిలక్' అవార్డు స్వీకరించిన ప్రధాని

2

స్వార్థ ప్రయోజనాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ చేస్తే.. ఆ భారం ప్రజలపైనే..!

పరస్పర విశ్వాసం లేనిచోట అభివృద్ధి అసాధ్యం : ప్రధాని మోదీ



## అన్నాభావు సాఠే భరతమాత ముద్దు బిడ్డ

దళిత సాహిత్య చరిత్రలో ఆద్యుడు

అన్నాభావుకు భారత రత్న ఇవ్వాల్సిందే

ఇందుకోసం బిఆర్ఎస్ పోరాడుతుంది: కేసీఆర్

2



## సర్కార్ వైఫల్యంతోనే భారీ నష్టం

వర్ష బీభత్సం వివరాలను గవర్నర్‌కు వివరించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నేతలు

వరద బాధితులకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం.. కాంగ్రెస్ విజయం: భట్టి

**హైదరాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్):** రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా తీవ్ర స్థాయిలో ఆస్తి, పంట నష్టపోయిన వారిని వెంటనే ఆదుకోవాలని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కోరారు. మంగళవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్బాబు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు అంజన్ కుమార్ యాదవ్,

..మిగతా 2లో

## నాపై విషం చిమ్ముతున్నారు

కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు

కేటీఆర్ వ్యాఖ్యలపై గవర్నర్ స్పందన

బిల్లులు తిప్పి పంపడం నా ఉద్దేశం కాదు

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



**హైదరాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్):** నేను తెలంగాణలో ఎవరికీ వ్యతిరేకం కాదని, అసలు బిల్లులను తిరస్కరించి, వెనక్కి పంపాలన్న ఉద్దేశం నాకు లేదని గవర్నర్ తమిళిసై అన్నారు. కావాలనే కొందరు నామీద

..మిగతా 2లో

## హైకోర్టు కేసులతో బిఆర్ఎస్‌లో ఆందోళన

ఈ నెలాఖరులోగా పలువురు ఎమ్మెల్యేలపై తీర్పులు

వీరికి టిక్కెట్లు డౌటే అంటూ పార్టీలో ప్రచారం



**హైదరాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్):** తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్‌లో ఆందోళన మొదలయ్యింది. పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసులు హైకోర్టులో విచారణకు రావడంతో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి కనిపిస్తోంది. ఈ క్రమంలో నెలాఖరులోగా 28 మంది ఎమ్మెల్యేలపై వేటు పడుతుందనే వార్త..

..మిగతా 2లో

**మంచిమాట**

ప్రతి పరిచయం జీవితాంతం
మనతో ఉండకపోవచ్చు
కానీ.. ఒక జ్ఞాపకంగా
మాత్రం జీవితాంతం
మనతోనే ఉంటుంది.. అది
మధుర జ్ఞాపకమైనా చేదు
అనుభవం అయినా..

**శుభోదయం**

## గత వరదల వెయ్యి కోట్ల హామీ ఏమయ్యింది ?

కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి పొంగులేటి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 1 (మనం న్యూస్):** భద్రాచలంలో గత వరదల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన వెయ్యి కోట్ల హామీ ఏమైందని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉమ్మడి

..మిగతా 2లో

## ఉద్యోగార్థులకు శుభవార్త

టెట్ నోటిఫికేషన్ విడుదల

నేటి నుంచే దరఖాస్తులకు ఆహ్వానం

16 వరకు దరఖాస్తుల స్వీకరణ

సెప్టెంబర్ 15న టెట్ పరీక్ష నిర్వహణ




2



## ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో

కోటి జనాభాకు అనుగుణంగా మెట్రో విస్తరణ

కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాలకనుగుణంగా ప్రాజెక్ట్

2

గతంలో తన ప్రతిపాదనలను పట్టించుకోని కాంగ్రెస్

ఇప్పుడు కేసీఆర్ విజన్‌తో ముందుకు వచ్చారు

మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి మీడియాకు వివరణ

## మణిపూర్‌లో శాంతిభద్రతలే లేవు

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొంది. వీటిపై పూర్తి వివరాలతో రాష్ట్ర డీజీపీ వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాలని ఆదేశిస్తూ ఆగస్టు 7కు విచారణ వాయిదా వేసింది. మణిపుర్ అమానుష ఘటనలపై రెండోరోజు (మంగళవారం) వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. పోలీసుల తీరుపై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసింది. 'రాష్ట్ర పోలీసులు నియంత్రణ కోల్పోయారు. వారికి దర్యాప్తు చేసే సామర్థ్యం లేదు. అక్కడ శాంతిభద్రతలు అసలే లేవు. ఒకవేళ శాంతిభద్రతల యంత్రాంగం పౌరులకు రక్షణ కల్పించకపోతే ప్రజలకు ఏం ప్రయోజనం..? సాయుధ మూకకు ఆ మహిళలను అప్పగించిన వారిని (పోలీసులను) రాష్ట్ర పోలీసులు ప్రశ్నించారా.? శాంతిభద్రతల పరిస్థితిపై రాష్ట్ర పోలీసులు నియంత్రణ కోల్పోయారు. గడిచిన రెండు నెలలుగా అక్కడ శాంతిభద్రతలు, రాజ్యాంగ యంత్రాంగం పూర్తిగా కుప్పకూలిపోయింది. దర్యాప్తు కూడా చాలా నెమ్మదిగా సాగుతోంది' అని సుప్రీం ధర్మాసనం ఆక్షేపించింది. ఎఫ్ఐఆర్‌లలో ఎంతమంది నిందితులు ఉన్నారు? వారి అరెస్టుకు తీసుకున్న చర్యలేంటి..? అనే విషయాలను తెలుసుకోవాలని భావిస్తున్నట్లు సుప్రీం కోర్టు పేర్కొంది. మణిపుర్ హింసకు సంబంధించి దాఖలైన విజ్ఞప్తులపై సోమవారం విచారణ జరుపుతామని.. ఆరోజు రాష్ట్ర డీజీపీ వ్యక్తిగతంగా కోర్టులో హాజరుకావాలని సమన్లు జారీచేసింది. మరోవైపు భారీ స్థాయిలో నమోదైన ఎఫ్ఐఆర్లను ప్రస్తావిస్తూ.. దర్యాప్తునకు మౌలిక వసతులు ఏమేరకు ఉన్నాయని సీబీఐని కూడా సుప్రీం కోర్టు అడిగింది.

### 6వేల ఎఫ్ఐఆర్‌లు నమోదైతే.. ఏడుగురు అరెస్టా?

ఇదే విషయంపై అంతకుముందు కేంద్రం, మణిపుర్ తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. మహిళలను వివస్త్రలను చేసిన కేసుపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు చెప్పారు. మణిపుర్ హింసకు సంబంధించి మొత్తంగా ఇప్పటివరకు 6523 ఎఫ్ఐఆర్లు నమోదైనట్టు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాటిలో 11కేసులు ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసిన అంశానికి సంబంధించినవని చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు ఏడుగురిని అరెస్టు చేశామన్నారు. వాటిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం.. కేవలం ఒకటి రెండు కేసుల్లో మినహా మిగతా వాటిలో అరెస్టుల మాటేంటి? ఆరువేల ఎఫ్ఐఆర్లు నమోదైతే ఏడుగురిని అరెస్టు చేస్తారా..? అని ప్రశ్నించగా సొలిసిటర్ జనరల్ నుంచి సరైన సమాధానం రాలేదు. దీనిపై సొలిసిటర్ జనరల్ స్పందిస్తూ.. దర్యాప్తులో ఎలాంటి జాప్యం జరగకుండా చూసుకుంటామని.. 11 ఎఫ్ఐఆర్లను సీబీఐకి బదిలీ చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని విన్నవించారు.

## శుక్ర గ్రహం మీదకు వెయ్యి మందిని పంపిస్తాం

న్యూఢిల్లీ, ఆగస్టు 1 : శుక్ర గ్రహం మీదకు 2050 కల్లా వెయ్యి మందిని పంపించాలనే లక్ష్యం నిర్దేశించుకున్నానని ఓషన్‌గేట్ సహ వ్యవస్థాపకుడు గిల్లెర్మో సోహ్నన్ పేర్కొన్నారు. ఓషన్‌గేట్ జలాంతర్గామిలో టైటానిక్‌ను చూసేందుకు వెళ్లిన కొందరు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదం జరిగిందని అక్కడే ఆగిపోకూడదని, ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని గిల్లెర్మో అన్నారు. అయితే శుక్రుడిపైకి వెళ్లే ప్రాజెక్టుకు ఓషన్‌గేట్‌కు సంబంధం లేదని, తన 'హ్యూమన్ 2 వీనస్' అనే మరో సంస్థ ద్వారా ఆ ప్రాజెక్టును చేపడుతున్నట్లు గిల్లెర్మో వెల్లడించారు. ఈ నూతన సంస్థకు ఆయన వ్యవస్థాపకుడిగా, ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. శుక్రుడి వాతావరణంలో మానవుల శాశ్వత ఉనికిని స్థాపించే దిశగా అడుగులు వేస్తున్నామని గిల్లెర్మో చెప్పారు. ఓషన్‌గేట్, టైటాన్, స్టాక్‌టన్ను మర్చిపోయి ముందడుగు వేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రుడి వాతావరణం మానవ మనుగడకు కొంత అనుకూలంగా ఉన్నట్లు ఇప్పటికే నాసా పరిశోధనల్లో వెల్లడైందన్నారు. అక్కడ ఉష్ణోగ్రత, పీడనం తక్కువగానే ఉందని తెలిపారు. 'హ్యూమన్ 2 వీనస్' వెబ్‌సైట్ కూడా శుక్రుడిపై నివాసం ఎందుకు సానుకూలమో పేర్కొంది. అక్కడ గురుత్వాకర్షణశక్తి భూమితో సమానంగా ఉంటుంది. ఉష్ణోగ్రత 0-50 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉండటం వల్ల తాగడానికి నీరు లభిస్తుంది. రేడియేషన్ నుంచి రక్షణ దొరకుతుంది. పీడనం సైతం భూమిని పోలి ఉందని ఆ వెబ్‌సైట్ వెల్లడించింది. అయితే ఈ గ్రహంలో కార్బన్ డై ఆక్సైడ్ అధికంగా ఉందని, మేఘాలు సల్ఫ్యూరిక్ ఆమ్లంతో నిండిపోయాయని ప్రతికూల వాతావరణ విషయాల గురించి స్పష్టం చేసింది.

## పార్లమెంట్‌లో పట్టువిడువని విపక్షం..

న్యూఢిల్లీ, ఆగస్టు 1 : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను మణి పుర్ అంశం కుదిపేస్తోంది. మణిపుర్‌పై చర్చతోపాటు, ప్రధాని ప్రకటనకు ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం మరోసారి ఉభయ సభలు వాయిదా పడ్డాయి. లోక్‌సభ ప్రారంభమైన తర్వాత కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఢిల్లీ ఆర్డినెన్స్‌పై ప్రకటన చేశారు. 'బిల్లును హోంశాఖ నిబంధనలకు అనుగుణంగా రూపొందించింది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైందని కేజ్రీవాల్ బృందం గుర్తుంచుకోవాలి' అని అన్నారు. ఈ క్రమంలో మణిపుర్ అంశంపై చర్చకు ఇండియా కూటమి సభ్యులు పట్టుబడుతూ.. నినాదాలు చేయడంతో, సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటన చేశారు. రాజ్యసభలో సైతం ఇది పరిస్థితి తలెత్తింది. సభ ప్రారంభం కాగానే.. మణిపుర్ ఘటనపై చర్చ జరగాలని, ప్రధాని సభలో ప్రకటన చేయాలని ప్రతిపక్ష కూటమి సభ్యులు నినాదాలు చేశారు. ఒకే అంశంపై చర్చకు పట్టుబడుతూ సభకు అంతరాయం కలిగించొద్దని ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్ విపక్ష సభ్యులకు సూచించారు. మణిపుర్ అంశంపై నిన్న చర్చ జరగాల్సి ఉందని, అది జరగలేదని తెలిపారు. ఈ క్రమంలో విపక్ష కూటమి సభ్యులు నినాదాలు చేస్తుండటంతో సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు.

### ఆగస్టు 8న 'అవిశ్వాసం'పై పార్లమెంట్‌లో చర్చ..

విపక్ష ఎంపీలు ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మా నంపై చర్చించేందుకు తేదీలు ఖరారయ్యాయి. ఆగస్టు 8 నుంచి మూడు రోజుల పాటు చర్చ జరగనుంది. ఆగస్టు 10వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. లోక్‌సభ సభా వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈశాన్య రాష్ట్రం మణిపుర్లో జాతుల మధ్య వైరం జరుగుతోంది. దానిపై ప్రకటన చేసేందుకు మోదీ పార్లమెంట్‌కు రావాలని గత కొద్దిరోజులుగా విపక్షాలు పట్టుబడుతున్నాయి. విపక్షాల కూటమి ఇండియాకు 144 మంది సభ్యులు ఉన్నారు. ఈ తీర్మానంపై విజయం సాధించడం సాధ్యం కాదని తెలిసినప్పటికీ.. మణిపూర్‌పై ప్రధాని స్పందించాలనే లక్ష్యంతోనే దీనిని ప్రవేశపెట్టారు. అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు చేపట్టకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఇదివరకు విపక్షాలు చేసిన ఆరోపణలను బీజేపీ ఖండించింది. తమకు మూడింట రెం డొంతుల మెజారిటీ ఉందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. బిల్లులను ప్రవేశపెట్టడానికి ముందే అవిశ్వాస తీర్మానాన్ని చేపట్టాలనే నిబంధనేమీ లేదని, 10రోజుల్లోగా ఎప్పుడైనా చేపట్టవచ్చని చెప్పారు.

# అన్నాభావు సాఠే భరతమాత ముద్దు బిడ్డ



హైదరాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్): మహారాష్ట్ర యుగకవిగా, దళిత సాహిత్య చరిత్రలో ఆద్యుడిగా పేరొందిన అన్నాభావు సాఠే భరతమాత ముద్దు బిడ్డ అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రశంసించారు. అన్నాభావు సాఠేకు భారతరత్న ఇవ్వాలని, ఈ ప్రతిపాదనకు తెలంగాణ ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. అన్నాభావు సాఠే గొప్పతనాన్ని గుర్తించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నానని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్రలోని వాటేగావ్‌లో నిర్వహించిన అన్నాభావు సాఠే 103వ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం కేసీఆర్ ప్రసంగించారు. 'మహారాష్ట్ర గడ్డకు నా ప్రణామం. అణగారిన వర్గాల కోసం అన్నాభావు గొంతెత్తారు. సమస్యలను చూసి అన్నాభావ్ ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు. వంచిత, పీడిత ప్రజల తరఫున అన్నాభావ్ నిలిచారు. అన్నాభావు సాఠే గొప్పదనాన్ని రష్యా దేశం గుర్తించింది. కానీ మన దేశం గుర్తించలేకపోయింది. సాఠేను మన దేశం పట్టించుకోలేదు. రష్యా ప్రభుత్వం అన్నాభావ్‌ను పిలిపించి సత్కరించింది. అన్నాభావ్ సాఠేను లోక్‌షాహెర్ బిరుదుతో సత్కరించారు. రష్యాలోని గ్రంథాలయాల్లో అన్నాభావ్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. రష్యా కమ్యూనిస్ట్ నేత మ్యాక్సిమ్ గోర్కి నవల 'మా' ప్రపంచ ప్రసిద్ధి చెందింది. 'మా' అనే నవల వివిధ భాషల్లో అనువాదం జరిగి ప్రతీ దేశంలో అందుబాటులో ఉంది. రష్యా ప్రభుత్వం అన్నాభావ్‌ను భారత మ్యాక్సిమ్ గోర్కి అని ప్రశంసించింది. అన్నాభావ్ రచనలు మరాఠీలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అన్నాభావు సాఠే రచనల పట్ల ఇప్పటికైనా మహారాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. ఆయన రచనలను ఇతర భాషల్లోకి అనువదించాలి. అన్నాభావ్ రచనలు ఏ ఒక్క వర్గానికి పరిమితం కాదు.. సార్వజనీనం అన్నారు. అన్నాభావ్ రచనలతో ప్రపంచానికి విజ్ఞానం లభిస్తుంది. మాతంగ్ సామాజిక వర్గానికి మహారాష్ట్ర రాజకీయాల్లో సముచిత స్థానం దక్కలేదు. మాతంగ్ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ తరపున సముచిత స్థానం కల్పిస్తామని' కేసీఆర్ స్పష్టం చేశారు.

## ఎమర్జెన్సీ సేవలు మరింత పటిష్టం

(మొదటిపేజీ తరువాయి)

తగ్గిందని తెలిపారు.

### ఆ ఒక్క శాతం లోపంతో చెడ్డపేరు

వైద్య ఆరోగ్యశాఖలో సిబ్బంది 99 శాతం బాగా పనిచేస్తున్నప్పటికీ, ఒక్క శాతం లోపం వల్ల కూడా చెడ్డపేరు వస్తుందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా కూడా లోపాలు మాత్రమే కాకుండా చేస్తున్న మంచిని కూడా చూపాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్రాల్లో స్కాములు ఉంటే.. తెలంగాణలో స్కీములు ఉన్నాయని చెప్పారు.ఆ పార్టీ రాష్ట్రాల్లో కొట్లాటలు, అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమని హరీశ్‌రావు విమర్శించారు.

అనంతరం ఆర్టీసీ ఉద్యోగులు సీఎం కేసీఆర్ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ.. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ వాణీ దేవి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. అక్కడి నుంచి ముఖ్యమంత్రి మహారాష్ట్రకు బయలుదేరి వెళ్లారు.

# సర్కార్ వైఫల్యంతోనే భారీ నష్టం

(మొదటిపేజీ తరువాయి)

మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవితో కలిసి భట్టి రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టం వివరాలను అందజేశారు. అనంతరం భట్టి మీడియాతో మాటాడుతూ భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తం చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగాన్ని సమాయత్తం చేయకుండా నిర్లిప్తంగా వ్యవహరించడం వల్లనే ఇంత నష్టం జరిగిందన్నారు. కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టుల నిర్మాణం అశాస్త్రీయంగా జరగడం వల్లనే అనేక ప్రాంతాలు, గిరిజన గూడేలు ముంపునకు గురయ్యాయన్నారు. మున్నేరు, కిన్నెరసాని నదులపై నిర్మించిన చెక్ డ్యాములను ఇంజనీరింగ్ అధికారులతో శాస్త్రీయంగా డిజైన్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదన్నారు.

### మహారాష్ట్రకు విమానాలు పంపించారు కానీ ఇక్కడ వరద ప్రాంతాలకుహెలికాప్టర్లు పంపించలేదు

ప్రజల అవసరాల కోసం కాకుండా కేసీఆర్ తన రాజకీయ అవసరాల కోసం అధికార యంత్రాంగాన్ని వాడుకున్నారని భట్టి ఆరోపించారు. మహారాష్ట్రకు ప్రత్యేక విమానాలు పంపించి అక్కడి నాయకులను ప్రగతిభవన్‌కు పిలిపించుకొని గులాబీ కండువాలు కప్పే దానిపై ఉన్న శ్రద్ధ వరద బాధితులను ఆదుకోవడంలో లేకుండా పోయిందని విమర్శించారు. మహారాష్ట్రకు విమానాలు పంపించిన సీఎం కేసీఆర్ గోదావరి వరదలతో మునిగిపోయిన ఏజెన్సీ ఏరియాలో గిరిజన ప్రజలను ఆదుకోవడానికి హెలికాప్టర్లు పంపించ లేకపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వరదలతో ప్రజలు అల్లాడుతుంటే బాధితులను, ఏజెన్సీ ప్రాంతాలను సందర్శించకుండా కేసీఆర్ మహారాష్ట్ర టూర్‌కి వెళ్లడం ఏంటని ప్రశ్నించారు.

### ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కాంగ్రెస్ విజయమే

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని గతంలో తాము కోరినప్పుడు సీఎం కేసీఆర్ వ్యక్తిగతంగా దుర్భాషలాడుతూ నీతిమాలిన, పనికిమాలిన, ఆలోచన లేని నాయకులంటూ తప్పు పట్టారని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రకటించిందని, ఆ భయంతోనే కేసీఆర్ విలీన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆర్టీసీకి ఆస్తులు కూడబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ సంపాదించి పెట్టిన ఆర్టీసీ ఆస్తులను బీఆర్ఎస్ ప్రభుత్వం కొల్లగొట్టడానికి చూస్తే రోడ్లపైకి వస్తామని భట్టి హెచ్చరించారు.

## నాపై విషం చిమ్ముతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకు విషం చిమ్ముతున్నారో అర్థం కావడం లేదని తమిళిసై అన్నారు. తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం ముఖ్యమైన బిల్లుల విషయంపై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర గవర్నర్ స్పందించారు. గవర్నర్ ఆ వ్యాఖ్యలను ఖండించారు. తాను కొన్ని బిల్లులను ఆమోదించానని, అసలు బిల్లులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో కారణం కూడా వివరించానన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను, బాధలను చూసి చలించిపోయానని చెప్పారు. అతి త్వరలోనే వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తానని గవర్నర్ తెలిపారు. ఇప్పటికీ ప్రజలు పడుతున్న బాధలు తన కళ్ల ముందు కదలాడుతున్నాయని ఆమె వివరించారు. వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ప్రభుత్వం మరింత రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నీట మునిగిన ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. రాష్ట్రంలో వరద ప్రభావంతో జరిగిన నష్టంపై ప్రభుత్వం నుంచి రిపోర్ట్ అడిగానని, అది రాగానే కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తానని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. వర్షాలపై కొన్ని పార్టీలు మెమోరాండం ఇచ్చాయని.. ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆదేశించారు. దీంతో పాటు బిల్లులు ఎందుకు తిరస్కరించానో కారణాలు చెప్పానని గవర్నర్ తెలిపారు.

## ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో

హైదరాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్): భవిష్యత్‌లో ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో రైలు నిర్మాణం చేపడతామని మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. గతంలో తన ప్రతిపాదనను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుతం సీఎం కేసీఆర్ విజన్‌తో ఓఆర్ఆర్ మెట్రోకు ముందడుగు పడిందన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో రైలు విస్తరణకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. కోటి జనాభాకు సరిపోయేలా మెట్రో విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. పటాన్ చెరు నుంచి నార్సింగ్ వరకు 22 కిలోమీటర్లు, తార్నాక నుంచి ఈసీఐఎల్ వరకు 8 కి.మీ, ఎల్బీనగర్ నుంచి పెద్ద అంబర్‌పేట వరకు, మేడ్చల్ జంక్షన్ నుంచి పటాన్ చెరు వరకు 29 కి.మీ, పటాన్ చెరు నుంచి నార్సింగ్ వరకు 22 కి.మీ, శంషాబాద్ నుంచి షాద్‌నగర్, ప్యాట్నీ నుంచి కండ్లకోయ వరకు ఉప్పల్ నుంచి బీబీ నగర్ వరకు 25 కి.మీ మెట్రో కారిడార్ నిర్మాణం చేపట్టాలని ప్రణాళిక రూపొందించినట్టు ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. జేబీఎస్ నుంచి తూంకుంట వరకు డబుల్ డెక్కర్ పైవంతెన, మెట్రో నిర్మాణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఇవన్నీ ప్రిలిమినరీ ప్రాజెక్టు రిపోర్ట్ (పీపీఆర్) దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

## హైకోర్టు కేసులతో బిఆర్ఎస్‌లో ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది.!. వనమా వెంకటేశ్వరరావుపై వేటు వార్త ఇప్పుడు కలవర పెడుతోంది. ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టులో మొత్తం 28 మంది ఎమ్మెల్యేల ఎన్నిక చెల్లదంటూ పిటిషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. అవి ఎప్పుడైనా బాంబులా పేలవచ్చు. 2018లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈ పిటిషన్‌లన్నీ దాఖలవ్వగా.. ఇప్పుడిప్పుడు ఒక్కొక్కటిగా కదులుతున్నాయి. అయితే ఎన్నికలు దగ్గర్లోనే ఉండటం, అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ నెలలోనే 80మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ప్రకటించాలని కేసీఆర్ ముహూర్తం కూడా ఫిక్స్ చేసారు. ఇవన్నీ చకచకా చక్కబెట్టాలని అనుకుంటున్నవేళ తాజా పరిణామాలు కలవరపెడుతున్నాయి. ఈ సమయంలో హైకోర్టులో తీర్పు వస్తుందన్న ఆందోళన ఉంది. తనపై కేసును కొట్టేయాలని మంత్రి కొప్పుల వేసిన మధ్యంతర పిటిషన్‌ను హైకోర్టు కూడా తిరస్కరించింది. అలాగే నాంపల్లి కోర్టు మంత్రి శ్రీనివాసగౌడ్‌పై కేసుకు ఆదేశించింది. ఇలా పలువురు ఎమ్మెల్యేల వ్యవహారం పార్టీకి తలనొప్పులు తెచ్చేలా ఉంది. అయితే ఇందులో కొందరిని బలవంతంగా అయినా తప్పించే పరిస్థితి తప్పదని అంటున్నారు. ఏకంగా 28 మంది ఎమ్మెల్యేల ఎన్నిక చెల్లదంటూ 2018 నుంచి తెలంగాణ హైకోర్టులో పిటిషన్‌లు వేయడం జరిగింది. ఇన్నాళ్లుగా అంతా ప్రశాంతంగా ఉన్నారు.. ఎవరి నియోజకవర్గంలో వారు పనులు చేసుకున్నారు కానీ.. ఎప్పుడైతే కొత్తగూడెం ఎమ్మెల్యే వనామా వెంకటేశ్వరరావు ఎన్నికపై తీర్పు వచ్చిందో అప్పట్నుంచీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో అలజడి మొదలైంది. తెలంగాణ హైకోర్టులో మొత్తం 30కు పైగా పెండింగ్ పిటిషన్‌లు ఉండగా.. అందులో 28కు పైగా పిటిషన్‌లు అధికార పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేల పైనే కావడం గమనార్హం. ఆగస్ట్ 12 నుంచి 17 వరకూ క్రాస్ ఎగ్జామినేషన్ చేయాలని హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది.

రానున్న రోజుల్లో మరికొందరు నేతల ఎలక్షన్ పిటిషన్‌లు విచారణకు రానున్నాయని తెలుస్తోంది. మొత్తమ్మీద చూస్తే.. ఈనెలాఖరుకల్లా మొత్తం 28 మంది ఎమ్మెల్యేల లెక్కలు తేలిపోనున్నాయట. ఇప్పటికే ఒకరిపై వేటుపడగా.. మరో 28 మందిపై నెలాఖరుకల్లా వేటుపడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. వారికి సంబంధించి పిటిషన్‌లన్నీ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. అయితే చాలా మంది కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసిన అభ్యర్థులు ఇప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. ఇదిలా ఉంటే.. ఇప్పటికే శ్రీనివాస్ గౌడ్‌పై ఎలక్షన్ పిటిషన్‌లో ట్రయల్ ప్రారంభమైంది. బుధవారం నాడు కొప్పుల ఈశ్వర్‌పై దాఖలైన ఎన్నికల పిటిషన్‌పై విచారణ జరగనుంది. మొత్తానికి చూస్తే వనమా అనర్హత వేటుతో బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన మొదలైంది. ఈ నెలాఖరులోపు ఎంతమందిపై వేటు పడుతుందో..? ఈ మొత్తం వ్యవహారంపై కేసీఆర్ సర్కార్ ఎలా ముందుకెళ్తుందన్ని వేచి చూడాల్సిందే.

## ఒకే వేదికపై మోదీ-పవార్..

పుణె, ఆగస్టు 1 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారం' అందుకున్నారు. 'ది తిలక్ స్మారక్ మందిర్ ట్రస్ట్' ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్సీపీ అధినేత శరద్ పవార్.. ప్రధాని మోదీని ఆప్యాయంగా పలకరించారు. విపక్షాల కూటమి మూడో విడత సమావేశం త్వరలో మహారాష్ట్రలో జరగనున్న నేపథ్యంలో ఆ కూటమి నుంచి వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ.. ప్రధాని మోదీతో పవార్ వేదికను పంచుకోవడం గమనార్హం. విపక్షాలన్నీ ఏకమై బీజేపీకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న సమయంలోనే ప్రధాని మోదీతో పవార్ వేదిక పంచుకోవడం మంచి పరిణామం కాదని 'ఇండియా' కూటమి సభ్యులు పేర్కొన్నారు. ఆ కార్యక్రమానికి వెళ్లొద్దని చెప్పడానికి ప్రయత్నించిన కొందరు ఎంపీలనూ పవార్ కలవకపోవడం గమనార్హం. బీజేపీ పట్ల అత్యంత కఠినంగా ఉండాల్సిన శరద్ పవార్.. ఏకంగా మోదీ పాల్గొన్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెళ్లడం, ఆయనతో సన్నిహితంగా మెలగడం విపక్షాలకు మింగుడుపడటం లేదు. దీన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) సభ్యులు.. మోదీ సందర్శించిన దగడూసేఠ్ గణేష్ ఆలయానికి కొంత దూరంలో నిరసన వ్యక్తం చేశారు.

అవార్డు స్వీకరించిన సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'మీడియా స్వేచ్ఛ ప్రాధాన్యాన్ని తిలక్ అర్థం చేసుకున్నారు. స్వాతంత్ర్య పోరాట పంథానూ మార్చారు' అని పేర్కొన్నారు. విదేశీ వలసవాదులు పెట్టిన పేర్లను మారుస్తుంటే కొందరు ఇబ్బందిగా భావిస్తున్నారని విమర్శించారు. పరస్పర విశ్వాసం లేనిచోట అభివృద్ధి అసాధ్యమని వ్యాఖ్యానించారు. పుణె పర్యటనలో భాగంగా 'లోకమాన్య తిలక్ జాతీయ అవార్డు' స్వీకరించడంతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ.. కర్ణాటక, రాజస్థాన్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు. ఒకవైపు పుణె వేగంగా అభివృద్ధి చెందుతోంది. మరోవైపు.. బెంగళూరులో ప్రస్తుతం ఏం జరుగుతోందో చూస్తున్నాం. బెంగళూరుతోపాటు రాష్ట్ర అభివృద్ధికి నిధులు లేవని కర్ణాటక ప్రభుత్వం స్వయంగా అంగీకరించింది. పెద్ద పెద్ద వాగ్దానాలు ఇచ్చి ఆ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాజస్థాన్లోనూ అదే పరిస్థితి. అక్కడ అప్పులు పెరుగుతున్నాయి. అభివృద్ధి నిలిచిపోయింది. ఏ పార్టీ అయినా.. తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తే దాని భారం ప్రజలపైనే పడుతుంది అని రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పాలనను ఉద్దేశించి ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.

ఇదే వేదికపై ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మాట్లాడుతూ.. దేశంలో తొలి సర్జికల్ స్ట్రైక్ ఛత్రపతి శివాజీ సమయంలో జరిగిందని చెప్పారు. శివాజీ మహారాజ్ ఎప్పుడూ ఎవరి భూమినీ లాక్కోలేదన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో రెండు శకాలు ఉన్నాయని.. ఒకటి తిలక్, రెండోది మహాత్మా గాంధీ శకమని తెలిపారు. ఎన్సీపీలో చీలిక అనంతరం పవార్, ప్రధాని మోదీలు సమావేశం కావడం ఇదే మొదటిసారి.

లోకమాన్య తిలక్ జాతీయ అవార్డును 1983లో ఏర్పాటు చేయగా.. ఏటా ఆగస్టు 1న దీన్ని ప్రదానం చేస్తున్నారు. మోదీ నాయకత్వ పటిమకు, పౌరుల్లో దేశభక్తిని పెంపొందించినందుకు గానూ మోదీకి ఈ ఏడాది పురస్కారాన్ని ఇచ్చినట్లు ట్రస్ట్ నిర్వాహకులు వెల్లడించారు.

## గత వరదల వెయ్యి కోట్ల హామీ ఏమయ్యింది ?

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న స్థితే తెలంగాణాలో ఉందన్నారు. సీఎంకి హామీలు తప్ప అమలు చేయటం రాదని విమర్శించారు. నిధుల ప్రకటన, మాట ఇవ్వటం మరచిపోవడం కల్వకుంట్ల కుటుంబానికి అలవాటని సెటైర్ విసిరారు. ఎన్నికల దృష్టితో ఆర్టీసీపై ప్రకటన, గతంలో ఉద్యమించిన ఆర్టీసీ కార్మికులను కేసీఆర్ వేధించిన తీరు కార్మికులు మరిచిపోలేరని.. ఆర్టీసీ విలీనాన్ని కాంగ్రెస్ కోరుకుంటోందన్నారు. తెలంగాణలో వరదలతో జనం తల్లడిల్లిపోతుంటే పక్క రాష్ట్రం మహారాష్ట్ర వెళ్లి అక్రమ సొమ్ముతో ఫిరాయింపుల ప్రోత్సాహం.. ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవుపలికారు. వరద బాధితులకు కాంగ్రెస్ కార్యకర్తలు అండగా నిలుస్తారని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఉద్యోగార్థులకు శుభవార్త

హైదరాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగార్థులకు శుభవార్త చెప్పింది. ఈ మేరకు మంగళవారం టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 15న టెట్ పేపర్1, పేపర్2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఆగస్టు 2వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. పేపర్1 పరీక్షకు డీఈడీ, బీఈడీ అభ్యర్థులు ఇద్దరూ రాసుకునే అవకాశం కల్పించారు. బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులు పేపర్2తోపాటు పేపర్1 పరీక్ష కూడా రాసుకోవచ్చు. ఇటీవల జరిగిన సమావేశంలో టెట్ నిర్వహణకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో ఎస్సీఈఆర్టీ అధికారులు టెట్ నిర్వహణపై ప్రతిపాదనలు రూపొందించి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణకు అందజేశారు. ఆయా ప్రతిపాదనలను విద్యాశాఖ ఆమోదించగా, టెట్ నిర్వహణపై అధికారులు కసరత్తు చేసి నోటిఫికేషన్‌ను రిలీజ్ చేశారు.పరీక్షకు సంబంధించి టెట్ దరఖాస్తులు ఆగస్టు 2న ప్రారంభం కానున్నాయి. దరఖాస్తులకు చివరితేదీ ఆగస్టు 16 వరకు నిర్ణయించారు. రాతపరీక్ష సెప్టెంబర్ 15న ఉండనుంది. పేపర్1: ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుంది. పేపర్2: మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్ష ఫీజు రూ.400గా ప్రకటించారు. ఇందుకోసం 2 లక్షల మందికిపైగా అభ్యర్థులు పోటీపడనున్నట్లు సమాచారం. తాజా అంచనాల ప్రకారం రాష్ట్రంలో 1.5 లక్షల డీఎడ్, 4.5 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులున్నారు. 2017 టీఆర్టీ నోటిఫికేషన్ ద్వారా 8,792 టీచర్ పోస్టులను భర్తీచేశారు. గతంలో టెట్‌కు 7 సంవత్సరాల వ్యాలిడిటీ ఉండగా, రెండేండ్ల క్రితం టెట్ వ్యవధిని జీవితకాలం పొడిగించారు. పైగా గతంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు పోటీపడే అవకాశం డీఎడ్ వారికే ఇవ్వగా, ఇటీవలే బీఈడీ వారికి కూడా అవకాశం కల్పించారు. దీంతో గతంలో టెట్ క్వాలి అయిన వారితో పాటు బీఈడీ అభ్యర్థులకు ఉపశమనం కలిగింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2 లక్షల మంది టెట్ క్వాలి కానివారున్నారు. వీరే కాకుండా కొత్తగా బీఈడీ, డీఎడ్ పూర్తిచేసిన వారు మరో 20వేల వరకుంటారు. తాజా టెట్ నిర్వహణతో వీరందరికి మరోమారు పోటీపడే అవకాశం దక్కుతుంది.

## వద్దంటే విలీనమెందుకు..?

- సింగాపురంను హుజురాబాద్‌లో ఎందుకు కలపలేదు
- సర్పంచ్‌ల తీర్మానం లేకుండానే ప్రతిపాదనలా..?
- ఓటు ద్వారా ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలి
- కలెక్టర్‌కు పంపిన ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తి



హుస్నాబాద్, ఆగస్టు 01, (మనం న్యూస్): హుస్నాబాద్ మున్సిపాలిటీలో పోతారం(ఎస్), గాంధీనగర్, పందిళ్ళ గ్రామాలను వద్దంటే విలీనమెందుకు చేస్తారంటూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తి ప్రశ్నించారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని బొమ్మ శ్రీరామ్ నివాసంలో మంగళవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తి మీడియాతో మాట్లాడుతూ కూతవేటు దూరం లో ఉన్న సింగాపురం గ్రామాన్ని హుజురాబాద్‌లో ఎందుకు కలప డంలేదంటూ ఆయన ప్రశ్నించారు. ఆనాలోచిత కార్యక్రమాలతో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన మండిపడ్డారు. సర్పంచ్‌ల అమోదం లేకుండానే కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఎలా ప్రతిపాదనలు పంపుతారంటూ ఆయన ప్రశ్నించారు. జిల్లాల పునర్విభజనలో హుస్నాబాద్‌ను మూడు ముక్కలు చేసారని, బీజేపీ అధికాంలోకి వచ్చిన తర్వాత హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లాలో కలుపుతామని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వం ఒంటెద్దు పోకడతో పోతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. పరిపాలన సౌలభ్యం కోసం పోతారం(ఎస్), గాంధీనగర్, పందిళ్ళ, ఉల్లంపల్లి గ్రామాలను హుస్నాబాద్‌లో కలుపుతున్నామంటు చెబుతున్న ఎమ్మెల్యే ప్రజాభిప్రాయాలను ఎందుకు తీసుకోవడం లేదన్నారు. అనేక సార్లు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు విన్నవించిన పట్టించుకోవడం లేద న్నారు. నాలుగు గ్రామాలను హుస్నాబాద్‌లో కలిపితే తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఆగ్రామ ప్రజలను హుస్నా బాద్ మున్సిపాలిటీలో కలపడంతో నిరుపేద ప్రజలు ఉపాధి హామీ పనులు కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. పట్టణంగా మారడంతో పాటు ఇంటి పన్ను, నీటిపన్నులు పెరిగి ప్రజల పై భారం పడుతుందన్నారు. అంతే కాకుండా ఇంటి నిర్మాణ అనుమతులకు కూడా ఎక్కువ ట్యాక్సీ చెల్లించాల్సి ఉంటదన్నారు. ఆర్థిక లావాదేవిల కోసం ప్రజల జీవితాలతో చెలగాటమాడద్దు అంటూ ఆయన హెచ్చ రించారు. నాలుగు గ్రామాల ప్రజల అభిప్రాయాలను ఓటు ద్వారా తెలుసుకొని నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కలెక్టర్‌కు ఎమ్మెల్యే పంపిన ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. లేని యెడల అన్ని అఖిల పక్ష నాయకులతో కలిసి అందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు, కౌన్సిలర్‌లు దొడ్డి శ్రీనివాస్, కోమటి స్వర్ణలత, పందిళ్ళ ఎంపీటీసీ బాణాల జయలక్ష్మీ, హుస్నాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి బొల్లి శ్రీనివాస్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పైడిపల్లి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి తోట సమ్మయ్య, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బద్దిపడగ జయపాల్‌రెడ్డి, జిల్లా ఓబిసి మోర్చ ప్రధన కార్యదర్శి కందుకూరి సతీశ్, కోమటి సత్యనారాయణ, అక్కు శ్రీనివాస్, తదితరులున్నారు.

## కలవరపెడుతున్న కండ్ల కలక

- ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి
- నిర్లక్ష్యం చేస్తే నేత్రాలకు ప్రమాదం
- జిల్లాలో వ్యాప్తి చెందుతున్న కండ్ల కలక
- వ్యక్తిగత నియమాలు పాటిస్తే వ్యాప్తిని అరికట్టవచ్చు

సిద్దిపేట రూరల్, ఆగస్టు 01, మనం న్యూస్: వానాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉండడంతో బ్యాక్టీరియాతో వచ్చే కళ్ల కలక చిన్నాపెద్ద లేకుండా అందరినీ కలవరపెడుతుంది. కండ్ల కలకను పింక్ ఐ అని కూడా అంటారు. కండ్ల కలకతో కండ్లు ఎర్రబడి నీరు కారడం, కండ్లు మండడం, కండ్ల వాపుతో కండ్ల కలక వచ్చిన వారు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థులు, వృద్ధులు దీని బారిన పడుతున్నారు. ఇది ఒకరి నుండి ఒకరికి వేగంగా వ్యాప్తి చెందుతుంది. కండ్ల కలక చిన్నపాటి ఇన్‌ఫెక్షనే అనిపిస్తుంది కానీ ఇది రోజువారీ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. వర్షాకాలంలో మురుగు, వాతావరణంలో కాలుష్య కారకాలు పెరగడం వల్ల కండ్ల కలక వస్తుంది. ఒకరి నుండి ఒకరికి వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున కండ్ల కలక వచ్చిన వారు జాగ్రత్తలు తీసుకుంటే దీని ద్వారా ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో ఉండే విద్యార్థులు దీని ద్వారా ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. కండ్ల కలక వచ్చిన వారికి కంటి దురద, జ్వరము, తేలికపాటి గొంతునొప్పి వస్తుంది. కండ్ల కలక వచ్చిన వారు ఇతరులకు వ్యాప్తి చెందకుండా కంటి అద్దాలను వాడితే కొంత వరకు వ్యాప్తిని తగ్గించవచ్చు. పిల్లలు, విద్యార్థులు చేతులను తరచుగా హ్యాండ్‌వాష్, సబ్బును ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి. తద్వారా క్రిములు దగ్గరికి రావు. అలా చేయనట్లయితే మురికి చేతులు కంటి పరిసరాలను తాకినపుడు ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది. ఇన్‌ఫెక్షన్ సోకిన పిల్లలకు దూరంగా ఉండేటట్లు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, కండ్ల కలకతో ఇబ్బంది పడేవారి వద్దకు వెళ్లకుండా చూడాలి. కండ్ల కలక లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ సలహాలు తీసుకోవడం వల్ల కొంత వరకు ఉపశమనం పొందవచ్చు. కండ్ల కలక ముఖ్యంగా నిరోధక శక్తి తక్కువ ఉన్నవారిలో ఎక్కువ ప్రభావితం చూపుతుంది. జన సందోహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇది ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. కండ్ల కలక వచ్చిన వారు నల్లటి అద్దాలు వాడడం వల్ల , శుభ్రమైన టిష్యూలను ఉపయోగించడం ద్వారా ఉపశమనం పొందడమే కాకుండా ఇతరులకు వ్యాప్తి చెందకుండా ఉంటుంది. వ్యాధి తీవ్రతను పట్టి మూడు రోజుల నుండి రెండు వారాల వరకు ఉండవచ్చు.

**డాక్టర్‌ను సంప్రదించాలి : డా.ఎ.భాస్కర్ (సిద్దిపేట)**

వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. అత్యంత సున్నితమైనవి నేత్రాలు కాబట్టి ఇంటి వైద్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. వ్యక్తిగత నియమాలు పాటిస్తూ ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి నిరోధకశక్తి పెరగడం మూలాన వ్యాధిని తగ్గించవచ్చు. కండ్ల కలక నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

# వరద నీరు రాకుండా చర్యలు చేపట్టాలి

- సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- చర్యలు తీసుకోవడంలో పాలకవర్గం, అధికారులు విఫలం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్, ఆగస్టు 01, (మనం న్యూస్): హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారుల పై వర్షపు నీరు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేసారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధాన రహదారి పై నీళ్లు రావడంతో దెబ్బతిన్న దుకాణాలను, ఇండ్లను పార్టీ శ్రేణులతో ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చాడ వెంటకరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో మురుగు కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం వల్లనే వర్షపు నీరు దుకాణాలలో చేరి వ్యాపారస్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణంలో మురుగు కాలువలు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. మురుగు కాలువల నిర్మాణం చేపట్టడంలో పాలకవర్గం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా సరైన ప్రణాళికతో హుస్నాబాద్‌లో యుద్ధప్రాతిపదికన మురుగు కాలువల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని ఆయన కోరారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన హామీని ఇంత వరకు కూడా నెరవేర్చలేదన్నారు.

సైడ్ డ్రైన్‌లు నిర్మిస్తే ఈ సమస్య వచ్చి ఉండేది కాదు కదా అన్నారు. వర్షాలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపే మల్లేశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్, జాగీరి సత్యానారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, మంద శ్రీనివాస్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, అక్కనపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజుకుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి నేలవేణి స్వప్న, నాయకులు జంగ విజయ, అయిలేని మల్లారెడ్డి, గట్టు మల్లేశం, కందారపు రాజు, తదితరులున్నారు.



# దుబ్బాక ప్రాంత ప్రజలంటే ఎంపీకి అలుసు

- విందులపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేదు
- దుబ్బాక ఆత్మగౌరవం సిద్దిపేట నాయకుల వద్ద తాకట్టు
- ఆగస్టు 18 నుండి కాంగ్రెస్ ఆత్మగౌరవ యాత్ర
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



దుబ్బాక టౌన్, ఆగస్టు 01, మనం న్యూస్: దుబ్బాక ప్రాంత ప్రజలంటే ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి అలుసని, ఈ ప్రాంత ప్రజలు 80 మది వరకు అస్వస్థతకు గురై ఆసుపత్రిపాలైనా ఇంత వరకు పరామర్శించకపోవడం ఈ ప్రాంత ప్రజల పట్ల ఆయన చిత్తశుద్ధి ఏంటో తెలుస్తుందని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోజున చెరుకు శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దుబ్బాక పట్ట ణంలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రి ప్రారంభమై 19 నెలల తర్వా త పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించడం దేనికి నిదర్శ నమన్నారు. 19 నెలల తర్వాత నియమించిన వైద్యుల కోసం ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి పాలాభిషేకం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఆసుపత్రిపాలైనా కూడా పరామర్శించని ఎంపి ఇక్కడ సరిగా వైద్యం అందక సిద్దిపేటకు తరలించడం బాధాకరమన్నారు. మిషన్ భగీరథ నీరు కాకుండా కొంతమంది అస్వస్థతకు గురయ్యారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేసినప్పటికీ ఇంత వరకు ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. గత ముత్యంరెడ్డి హయాంలోనే 2014లో దుబ్బాకలో 50 పడకల ఆసుపత్రి కోసం స్థలాన్ని సేకరించడం జరిగిందని, ఆ ఘనత ముత్యం రెడ్డికే దక్కుతుందన్నారు. అమరుల త్యాగాలపై ఏర్పడ్డ తెలంగాణలో అడుగడుగునా ఇక్కడి ప్రాంత ప్రజలకు నిరాశే మిగి లిందని, తెరాస ప్రభుత్వం తొమ్మిదేళ్ల పరిపాలనలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయిందన్నారు. నిత్యం మంత్రి హరీష్‌రావుతో వెంబడి ఉండే ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇన్ని రోజులు ఈ ఆసుపత్రి పట్ల, ఆసుపత్రి అభివృద్ధికి ఎందుకు కృషి చేయలేదన్నారు. ఎన్నికల కోసమే ప్రభుత్వం ఇలాంటి రాజకీయ డ్రామాలకు తెరలేపిందన్నారు. ఆగస్టు 18 నుండి 60 రోజుల పాటు ప్రతి గ్రామగ్రామాన తిరిగి బిఆర్ఎస్ పార్టీని ఎక్కడికక్కడ ఎండగట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అహంకారానికి, దుబ్బాక ఆత్మగౌరవానికి జరిగే పోరాటం ఇదన్నారు. రెండుసార్లు ఎంపిగా గెలిచినా ఈ ప్రాంత ప్రజలకు చేసిందేమీ లేదని, ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచి పనులు చేపడతా అనడం హాస్యాస్పదమన్నారు. దుబ్బాక ప్రజానీకాన్ని, ఇక్కడి వారి ఆత్మగౌరవాన్ని సిద్దిపేట నాయకుల వద్ద తాకట్టుపెట్టారన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి శూన్యమని, ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఆదివారం రోజున చేగుంటలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపి రాత్రి హైదరాబాద్‌లో విందులు ఏర్పాటు చేసుకొని వెళ్లాడే కానీ ఈ ప్రాంత ప్రజల కోసం కనీసం పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. దుబ్బాక నియోజక వర్గంలోని వివిధ ప్రదేశాల్లోని ప్రజలు ఒక్కసారి గమనించాలని, ముత్యం రెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగింది తప్ప బిఆర్ఎస్ పార్టీతో కాదని, ఈసారి అందరూ కలిసివచ్చి దుబ్బాక అభివృద్ధికి సహకరించాల న్నారు. అబద్ధపు హామీలతో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాటలు తప్ప చేతలు లేవని, మూడేళ్ల పరిపాలనలో ఈ ప్రాంత ప్రజా నీకానికి ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. బిఆర్ఎస్, బీజేపి రెండూ ఒకటేనని, రానున్న ఎన్నికల్లో వారికి చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కద్దూరి నరేందర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్, నాయకులు బాస మధు, ఊషయ్యగారి రాజిరెడ్డి, రాంరెడ్డి, మట్ట కిషన్‌రెడ్డి, చంద్రం, కర్నంపల్లి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది బీఆర్ఎస్ పార్టీయే



- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షనీయం
- మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజనర్సు
- ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆర్టీసి ఉద్యోగుల సంబరాలు



సిద్దిపేట, ఆగస్టు 01, మనం న్యూస్ ప్రతినిధి: తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని, ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని మాజీ ఛైర్మన్ రాజనర్సు అన్నారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిద్దిపేట పట్టణ కొత్త బస్టాండ్ వద్ద సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు ఆర్టీసి ఉద్యోగులు పాలాభిషేకం చేశారు. సిద్దిపేట ఆర్టీసి యూనియన్ గౌరవ అధ్యక్షులు మున్సిపల్ మజీ ఛైర్మన్ రాజనర్సుకు మిఠాయి తినిపించి టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో ఆర్టీసి ఉద్యోగులు చేసిన కృషి మర్చిపోలేనిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చడమనేది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఆర్టీసి ఉద్యోగులు మంత్రి హరీష్‌రావుకు ఎల్లప్పుడూ అండదండగా నిలిచారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ఈ గొప్ప కార్యక్రమం సాధ్యమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయాన్ని సాధించి మూడవసారి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, డిపో మేనేజర్ సుకేందర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆర్టీసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా కంటి ఆపరేషన్లు





సిద్దిపేట అర్బన్, ఆగస్టు 01, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో అవసరమైన వారికి కంటి ఆపరేషన్‌లు నిర్వహించడానికి పట్టణంలోని పలు వార్డులలో హైదరాబాద్ నుండి వచ్చిన శంకర్ కంటి దవాఖానా వారు బ్రాహ్మణ్ పరిషత్‌లో కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్‌లు అవసరమైన వారికి రవాణా ఖర్చులతో సహా ఇంటికి క్షేమంగా తీసుకువచ్చే వరకు అన్ని బాధ్యతలతో ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు కౌన్సిలర్లతో కలిసి మాజీ ఛైర్మన్ రాజనర్సు సందర్శించారు. ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుండాలని కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, అవసరమైన వారందరికీ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో ఆపరేషన్‌లు చేయించడం జరుగు తుందన్నారు.

## రెవెన్యూ డివిజన్ సాధనకు ఐక్యంగా పోరాడుదాం

- జేఏసీ మండల కన్వీనర్ బొమ్మగోని అంజయ్యగౌడ్



చేర్యాల, ఆగస్టు 01, మనం న్యూస్: చేర్యాల రెవెన్యూ డివిజన్ కేంద్రంగా సాధించుకోవడానికి అందరూ రాజకీయాలకు అతీతంగా పోరాడడానికి ముందుకు రావాలని జేఏసి చేర్యాల మండల కన్వీనర్ బొమ్మగోని అంజయ్య గౌడ్ పిలుపునిచ్చారు. చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు గ్రామంలో మంగళవారం జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాటాడుతూ ఈనెల 4న చేర్యాల నుండి సిద్దిపేట వరకు బైక్‌ర్యాలీ నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా అంతాక లిసి హాజరై విజయ వంతం చేయాలన్నారు. అనంతరం కడవేరుగు గ్రామ జేఏసి కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా మడికొండ బాపురాజు, కో కన్వీనర్లుగా మర్యాల సత్తయ్య, చల్ల బాల్‌రెడ్డి, పిట్టల సురేష్, కార్యదర్శిగా కొమ్ము లచ్చయ్య, సహాయ కార్యదర్శిగా జల్లి నాగరాజు, కోశాధికారిగా పానుగంటి శ్రీనివాస్‌రెడ్డితో మొత్తం 20 మందిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి మండల కో ఆర్డినేటర్ కత్తుల భాస్కర్‌రెడ్డి, వడ్లూరి నారాయణ, ఆరుట్ల వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి రైతు బీమా పత్రాలు అందజేత



సిద్దిపేట రూరల్, ఆగస్టు 01, మనం న్యూస్: నారాయణరావుపేట మండలంలోని మల్యాల గ్రామంలో ఇటీవల చనిపోయిన రైతు కుటుంబానికి రైతుబీమా పథకం అమలులో భాగంగా రైతుబీమాకు సంబంధించిన పత్రాలను ప్రజాప్రతినిధి పరమేష్, ఆర్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ అంజిరెడ్డి, ఏఈఓ వరుణ్‌లు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా చనిపోయిన వారి వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షల బీమా వర్తిస్తుందని, ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారుంటే ఆగస్టు 5 లోపల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఇజ్రాయిల్ వెళ్లనున్న హార్టికల్చర్ బృందం

- సిద్దిపేట జిల్లా నుండి వంగ నాగిరెడ్డి ప్రాతినిధ్యం



సిద్దిపేట , ఆగస్టు 01, మనం న్యూస్ ప్రతినిధి: ఇజ్రాయిల్ దేశంలో వ్యవసాయంలో కొత్త పద్ధతులు, సాంకే తిక పరిజ్ఞానం గురించి అధ్యయనం చేసేందుకు సిద్దిపేట జిల్లా రైతు సమ న్వయ సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి వెళ్లనున్నారు. ఈనెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు హార్టికల్చర్ శాఖకు చెందిన 30 మంది ప్రతినిధుల బృందం ఇజ్రాయిల్‌లో పర్యటించనుండగా అందులో సిద్దిపేట జిల్లా నుండి వంగ నాగిరెడ్డి హాజరవనున్నారు. ఈ బృందానికి ఉద్యానవన శాఖ డైరెక్టర్ హనుమంతరావు నాయకత్వం వహించనుండగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యానవన సలహాదారు డా. శ్రీనివాస్‌రావు సమన్వయం చేస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేక వెలవెల

- మనబడి మన బాధ్యత ఉసెత్తని ఉపాధ్యాయులు అధికారులు
- పట్టించుకోని ఉపాధ్యాయులు, ఎంఈఓ
- అసహనం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు

హసన్‌పర్తి, ఆగస్టు 01, మనం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నా హసన్‌పర్తి మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ప్రభుత్వము ప్రతి ఏటా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ఉపాధ్యాయులు, విద్యాధికారులతో మనబడి మన బాధ్యత కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్న ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన దాఖలాలు లేవని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే మనబడి మన బాధ్యత కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు కానీ తల్లిదండ్రులకు వారు ఎలాంటి భరోసా ఇవ్వడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల కంటే ఉపాధ్యాయులే అధికంగా ఉన్నారని వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి నియంత్రించాల్సిన విద్యాధికారులు హసన్‌పర్తి మండలంలోని ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన దాఖలాలు లేవని పేర్కొంటున్నారు. మండల విద్యాధికారికి నాలుగైదు మండలాలు అదనపు బాధ్యతలు ఉండడంతో ప్రభుత్వ పాఠశాలను పట్టించుకున్న దాఖలాలు లేవ సందర్శకులకు అందుబాటులో ఉండరు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన ఉపాధ్యాయులు బ్యానర్లతో విద్యార్థులను ర్యాలీలు తీయించడం తప్ప వారు ఏ రోజు తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పించిన దాఖలాలు లేవని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ యజమాన్యం పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులతో వేసవికాలంలో గ్రామాలలోకి వెళ్లి ఇల్లు ఇల్లు తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ వారి పిల్లలను ఆయా పాఠశాలలో చేర్పించుకుంటున్నారు. మరి ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు వేసవికాలంలో విద్యార్థులను పాఠశాలలో చేర్పించు కోకుండా ఏం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులతో బ్యానర్లు చేతబట్టి ర్యాలీ తీస్తే తల్లిదండ్రులు వారి పిల్లలను ఎలా పాఠశాలల్లో చేర్పిస్తారని చర్చించుకుంటున్నారు. లక్షల రూపాయలు వేతనాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించుకునే బాధ్యత వారిది కాదా అని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయులను నియంత్రించాల్సిన మండల విద్యాధికారి ఏ ఒక్కరోజు కూడా హసన్‌పర్తి మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించిన దాఖలాలు లేవని పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు వారికి సౌకర్యాలు ఎలా ఉన్నాయని తెలుసుకున్న దాఖలాలు లేవని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ఆర్భటమే తప్ప విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులను చేర్పించడంలో ఉపాధ్యాయులు, అధికారులు విఫలమైనట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మండల విద్యాధికారి రామ కిషన్ రాజును ఫోన్ లైన్ లో వివరణ కోరగా ఫోను లిఫ్ట్ చేయలేదు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ



బచ్చన్నపేట, ఆగస్టు 01, మనం న్యూస్ : మంగళవారం లయన్స్ క్లబ్ అఫ్ బచ్చన్నపేట పూర్వ రీజినల్ చైర్ పర్సన్ ఈదులకంటి ప్రతాపరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని తమ్మడపల్లి గ్రామంలోని అంగన్వాడీ విద్యార్థులకు పిల్లలకు నోట్ బుక్స్ డిక్షనరీలు, బిస్కెట్లు పంపిణీ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు లైయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ నరెడ్ల బాల్‌రెడ్డి పూర్వ జోనల్ చైర్మన్ జిల్లా రాజేశ్వర్, తిరుమల రెడ్డి జనగామ ఓం సాయి ప్రెసిడెంట్ ఇతరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల కంప్యూటర్, పీసీలు ఇతర సామాగ్రిని విక్రయించిన ప్రిన్సిపల్



నడిగూడెం, ఆగస్టు 01, (మనం న్యూస్): రాజుల సొమ్ము రాళ్లపాలనట్లు గురుకుల పాఠశాల సామాగ్రి ఇనుప కొట్టు పాలైందని మాన హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి వంశీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలోని కొంత సామాగ్రిని పాతన ఇనుము షాపుకు ప్రిన్సిపల్ విక్రయించినట్లు తెలిపారు. పాత్రికేయులతో మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్దులకు కంప్యూటర్ విద్యను అందించాలని లక్ష్యంతో నడిగూడెం గురుకుల పాఠశాలలో కంప్యూటర్ విద్య కొరకు కంప్యూటర్ విద్యను అందించిన పాఠశాల యాజమాన్యం గత కొంత కాలంగా కంప్యూటర్‌లు, సీపీలు పని చేయకపోవడంతో కంప్యూటర్ విద్య ఆటకెక్కింది. మరమ్మత్తులు చేసి విద్యార్దులకు కంప్యూటర్ విద్యను అందించాల్సిన పాఠశాల యాజమాన్యం మరమ్మతులు చేయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఒక వేళ పని చేయని సామాగ్రిని తీసివేయాల్సి వస్తే సొసైటి ద్వారా అనుమతి పొంది టెండర్ ప్రకట ద్వారా విక్రయించాల్సిన సామాగ్రిని టెండర్ ఏయకుండా ప్రిన్సిపల్ కావాలని తన ఇష్టానుసారం కంప్యూటర్ మానిటర్స్, సీపీయూలు, కీబోర్డులు, మౌజులు పాత ట్రంకు పెట్టెలు ఇనుప ర్యాకులు, ఇనుప బల్లాలు, ఫైర్ సేఫ్టీ సిలిండర్‌లను బకెట్లను, పాడైపోయిన కుర్చీలను ఆటో తరలించి మంగళవారం సామాగ్రిని విక్రయించినట్లు తెలిపారు. దానిలో కొన్ని పనికొచ్చే వస్తువులను కూడా విక్రయించినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ వ్యవహరించిన తీరు కంచే చేను మేసిన చందంగా ఉందన్నారు. టెండర్ ప్రకటన లేకుండా విక్రయించడం పట్ల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సొసైటి అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు01(మనం న్యూస్): ప్రమాదవశాత్తు పొలం దున్నతుండగా ట్రాక్టర్ క్రింద పడి చనిపోయిన బొల్లంపల్లి గ్రామానికి చెందిన పసుల రామలింగయ్య కుటుంబానికి అన్నెపర్తి జ్ఞానసుందర్ రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు కుంభం ప్రవీణ్‌గౌడ్, నిమ్మనగొటి సురేష్, కేసారి రామనర్సయ్య, పంది సురేందర్,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు.. రైతులకు అండగా ఉంటాం

- జడ్పీ చైర్మన్లు పుట్ట మధూకర్, జక్కు శ్రీహర్షిణి రాకేశ్
- పొలాల్లో ఇసుక మేటలు, విద్యుత్ సమస్యలను సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్తాం
- మానేరుపై ఫ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం
- వరద ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం
- మానేరు ముంపు గ్రామాల్లో పర్యటించిన పుట్ట మధూకర్ జక్కు శ్రీహర్షిణి



మల్హర్, ఆగస్టు 01, మనం న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలు, మానేరు వరదలతో పంట పొలాల్లో వేసిన ఇసుక మేటలు, వరద ముంపుతో దెబ్బతిన్న ఇండ్లకు ప్రభుత్వపరంగా సహాయం అందించేందుకు తమ వంతుగా కషి చేస్తామని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ అన్నారు. మానేరు వరద ముంపుకు గురైన పంట పొలాలకు చెందిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు. మంగళవారం మల్హర్ మండల కేంద్రం తాడిచెర్ల, మల్లారం, రావులపల్లి, చిన్న తూండ్ల, గ్రామాల్లో జడ్పీ చైర్మన్లు పుట్ట మధూకర్, జక్కు శ్రీహర్షిణి రాకేశ్ పర్యటించారు. మానేరు పరివాహక ప్రాంతాల్లోని కనీవినిఎరుగని రీతిలో ఈ సంవత్సరం వచ్చిన వరదలకు పంట పొలాలు ఇసుక మేటలతో నిండి ఉండడాన్ని చూసిన జడ్పీ చైర్మన్లు చెలించిపోయి తమ ఆవేదనను రైతులతో వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ పొలాల్లో ఇసుక మేటలు, విద్యుత్ సమస్యలను సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్తామన్నారు. గత ఏడాది కూడా భారీ వర్షాలతో పంట భూములు వరద ముంపుకు గురయ్యాయని, మళ్లీ ఇలాంటి సంఘటనలు జరుగకుండా శాశ్వత పరిష్కారం కోసం ఆలోచన చేస్తున్నామని, ఫ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతోనే వరద ముంపుకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. భద్రాచలంలో వరద ముంపు నివారణకు ఫ్లడ్ బ్యాంక్‌ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అదే తరహాలో మనేరుపై ఫ్లడ్‌బ్యాంక్ నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షులు గోనె శ్రీనివాస రావు, పిఏసిఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాశ్ రావు, మండల నాయకులు కోట రవి గౌడ్, తాజోద్దీన్, వాల యాదగిరి రావు, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండలాధ్యక్షులు జాగరి హరీష్, ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్లు రాజేశ్వర్ రావు, సుంకు రాము, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సమ్మయ్య నాయక్, రాజేశ్వర్ రావు, ఎడ్ల సమ్మయ్య, సర్పంచులు మమత నర్సయ్య, ప్రమీలరాజు నాయక్, విజయ నాగేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బూడిద సదానందం, మండల సోషల్ మీడియా ఇంఛార్జి సుమన్, వివిధ గ్రామాల అధ్యక్షులు మధు సుధన్ రావు, పురుషోత్తమ రావు, పులిగంటి రాములు, వెంకట్ రాజు, వేల్పుల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



బచ్చన్నపేట, ఆగస్టు 01, మనం న్యూస్ : మండలంలోని కొన్నే గ్రామ నిరుపేద దళిత కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. మంగళవారం బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామ నిరుపేద దళిత సామాజిక వర్గానికి చెందిన చెవుల సురేష్ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న నాగపురి కిరణ్ కుమార్ బాధిత గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ దీనస్థితిని చూసి చలించిపోయి 10 వేల రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో కుటుం బానికి అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ వేముల వెంకటేష్ గౌడ్, ఎంపిటిసి మల్గ నరసమ్మ సిద్ధిరాములు, నాగపురి సర్పంచ్ బండమీది కరుణాకర్, పిఏసిఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పురపు సిద్ధారెడ్డి, మాజీ సర్పంచ్ చెవుల నరసయ్య, యూత్ అధ్యక్షులు అంబాల క్రాంతి, కోడూరి శివకుమార్, యాట రామచంద్రం, బింగి భరత్, వేముల సంపత్, చెవిటి శ్రీకాంత్, రమేష్ రెడ్డి, ఎంట శ్రీనివాస్, తేలు శ్రీనివాస్, చెవుల బాలరాజు, చెవుల రాజేష్, ఆలేటి భాస్కర్, ముత్యాల దాసు, ఉదయ్, వేణు, రాజు, అజయ్, హేమంత్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## జూలైలో వంద శాతం బొగ్గు ఉత్పత్తి

- ఇల్లందు ఏరియా జిఎం జాన్ ఆనంద్




ఇల్లందు, ఆగస్టు 01 (మనం న్యూస్): జూలై నెలలో వందశాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు ఇల్లందు ఏరియా జిఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. జూలై-2023 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.13 లక్షల టన్నులకు గాను 2.14 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 100 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.01 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.21 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా ఆర్.సి.హెచ్.పి ద్వారా 0.92 లక్షల టన్నులు మొత్తం 2.14 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేసినట్లు తెలతిపారు. జూలై నెలలో 28 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు ఉద్యోగులను, సూపర్వైజర్లను జి.యం ప్రత్యేకంగా అభినందించారు. ఇదే తరహాలో అధికారులు సూపర్వైజర్లు కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించా లని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకో వాలని జిఎం జాన్ ఆనంద్ సూచించారు. ఇదే తరుణంలో జూలై నెలలో సింగ రేణి యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్ర మాలలో భాగంగా వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియా హాస్పిటల్ డాక్టర్లను సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. 11వ వేతన ఒప్పందం పరిశీలించడం జరిగింది. దాని ప్రకారం త్వరలో చెల్లింపులు జరుగుతాయని వివరించారు. సింగ రేణి ఉద్యో గులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇల్లందు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీకి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అని పేరు పెట్టడం తో పాటు ఆ కళాశాలలో ఐదు నుంచి ఏడు శాతం సింగరేణి పిల్లలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 75 ఈ నెల 4ల విడుదల చేసిందని తెలిపారు. సీఎం పిఎఫ్ పెన్షన్ ఉద్యోగులు యాజమాన్య వాటా రికవరీ సంబంధించి ఇల్లందు ఏరియా వివిధ గనుల విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సింగరేణి ఎగ్జిక్యూటివ్ క్యాడర్ లో ఉన్న ఖాళీల భర్తీ కోసం నిర్వహించిన అసిస్టెంట్ ఇంజనీర్ సివిల్ రాత పరీక్షల్లో ఎంపికైన కుమారి ఎజ్జు పప్పి ప్రజ్వలను జిఎం జాన్ ఆనంద్ అపాయింట్మెంట్ ఆర్డర్ అందజేసి అభినందనలు తెలియజేశారు. సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించబడినది ఈ కౌన్సిలింగ్లో ఫ్రెష్ అలర్ట్ మెంట్ బెటర్మెంట్ చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకున్న 32 మందిలో అర్హులైన 11 మందికి క్వాటర్స్ కేటాయించడమైనది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన డిఎఫ్ఓ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కిష్టా గౌడ్ ను ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు, డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



కాటారం, ఆగస్టు 01, మనం న్యూస్ : కాటారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్ శర్మ ఆధ్వర్యంలో బస్వాపూర్ గ్రామంలోని 80, గేదెలకు 10, ఎద్దులకు మంగళవారం టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యులు రాకేష్ శర్మ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల సుధాకర్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్‌స్పెక్టర్ల బదిలీ

వరంగల్, ఆగస్టు 01, మనం న్యూస్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నలుగురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయినవారిలో ఎస్ శ్రీనివాస్ టాస్క్ ఫోర్స్ నుండి వర్ధన్నపేటకు, జి బాబులాల్ వరంగల్ ట్రాఫిక్ నుండి విఆర్‌కు, పి వెంకన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి వరంగల్ ట్రాఫిక్‌కు, కె సూర్య ప్రసాద్ విఆర్ నుండి సిసిఎస్‌కు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన క్రైమ్స్ డీసీపీ




వరంగల్, ఆగస్టు 01, మనం న్యూస్ : ఐపిఎస్‌గా పదోన్నతి పొందిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు.

## మావోయిస్టుల కదలికలపై సమాచారం అందించండి



కాటారం, ఆగస్టు 01, మనం న్యూస్ : భూపాలపల్లి జిల్లాలో పలు ప్రాంతాలలో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని, వారి ఆచూకీ తెలపాలని కోరుతూ జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రచురించిన పత్రాలను కాటారం ఎస్సై అభినవ్ మంగళవారం అంబేద్కర్ కూడలిలో ప్రజలకు పంపిణీ చేశారు. కరపత్రాలను అందజేసి నిషేధిత మావోయిస్టు నక్సలైట్ గ్రూపులకు చెందిన తీవ్రవాదులు ఎక్కడైనా కనిపించినట్లయితే సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్ఐ అభినయ పేర్కొన్నారు.

## పలువురు కుటుంబాలను పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యే





నడిగూడెం, ఆగస్టు01(మనం న్యూస్): మండలంలోని నాగారం బంగ్లా గ్రామానికి చెందిన గుంటకండ్ల వెంకట్‌రెడ్డి ఆరోగ్యంతో మృతిచెందగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లు వెంకట్‌రెడ్డి పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామ సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి తండ్రి రవీందర్‌రెడ్డి ఇటీవల మృతి చెందగా ఆయన దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుంటకండ్ల రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, ముకుందారెడ్డి, గుండగాని అంబయ్యగౌడ్, కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, బాలమల్లు, మధుసూధన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల యొక్క స్వరూపం మార్చాం

ఎల్బీనగర్, ఆగస్టు 1, (మనం న్యూస్): సరూర్ నగర్ ప్రియదర్శిని పార్క్ వాకర్స్ కోరిక మేరకు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు చే కలిసి పార్క్ నందు పర్యటించారు.ఈ సందర్భంగా పార్క్ నందు చేసిన అభివృద్ధి పనులకు వాకర్స్ సభ్యులు సుధీర్ రెడ్డి ని అభినందించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నేను రెండవ సారి ఎమ్మెల్యేగా అయినప్పటికీ తరువాత నియోజకవర్గ పరిధిలో పార్కుల అభివృద్ధి విషయంలో పార్కుల యొక్క స్వరూపం మార్చడం జరిగింది అని తెలిపారు. దానిలో భాగంగా ఇట్టి ప్రియదర్శిని పార్క్ నందు ప్రస్తుతం పూర్తి స్వరూపం మార్చడం జరిగింది అని గుర్తు చేశారు. పర్యాటకులు పార్కుకు రావడానికి ఇట్టి పార్క్ ప్రవేశ ద్వారం నందు ఒక అందమైన నెమలి ఆకారం ఎర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పర్యాటకులు కూర్చోవడానికి గజీబులు,ఓపెన్ జిమ్స్, యోగ చేసుకోవడానికి యోగ సెంటర్, అత్యాధునిక మూత్రశాలలు ఎర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పార్క్ నందు మొక్కలు ఎండకుండా మరొక బోరు కూడా వేయించడం జరిగింది అని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని పార్కుల్లో ఓపెన్ జిమ్స్ కూడా ఎర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అని తెలిపారు.



## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి





- లభించని మృతుడి వివరాలు
- తాండూరు రైల్వే స్టేషన్ పరిధిలో ఘటన

తాండూరు, ఆగస్టు 1మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో రైల్వే స్టేషన్ మార్గంలోని కోకట్ రైల్వే బ్రిడ్జి సమీపంలో కిలో మీటర్ రాయి 74/23 వద్ద మృతి చెంది కనిపించాడు రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన తాండూరు రైల్వే పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం సుమారు 50-55 ఏండ్లు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి రుక్మాపూర్ స్థానికుల సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో మరణించినట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. మృతుని వద్ద ఎలాంటి వివరాలు లభ్యం కాలేదు. మృతుని ఒంటిపై తెల్లని బనియన్, గోధుమ రంగు నెక్కరుతో పాటు నీలి రంగు డబ్బాలు కలిగిన లుంగీ ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా కుడి చేతికి వెండి కడియం ఉన్నట్లు తెలిపారు. వికారాబాద్ స్టేషన్ మాస్టర్ పిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య తెలిపారు. మృతుని ఆచూకీ తెలిస్తే సెల్: 9553195100, 7013184318 లకు సంప్రదించాలని సూచించారు.

## గొల్ల కురుమలు గొర్రెల పంపిణీ చేయాలంటూ ఆందోళన



- తాండూరు ఆర్డీఓకు వినతి పత్రం అందజేత



తాండూరు, ఆగస్టు 1, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. నియోజకవర్గంలో గొల్ల కురమలు గొంతెత్తారు. గొర్రెల పంపిణీ చేయాలని డిమాండు చేశారు. మంగళవారం తాండూరు నియోజకవర్గ శ్రీ మల్లికార్జున ప్రాథమిక గొర్రెల, మేకల సహాకార సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు నెలల క్రితం ఒక్కో సభ్యుడు రూ.43 వేల 750లను ప్రభుత్వానికి డీడీ కట్టడం జరిగిందని అన్నారు. ఇప్పటికు గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేయలేదన్నారు. అప్పు తెచ్చి కట్టిన డబ్బులకు వడ్డీ పెరగడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణీ చేయాలని డిమాండు చేశారు. గొల్ల కురుమమల సమస్యపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్మన్, ఎంపీలు స్పందించాలన్నారు.

## నష్టపోయిన పంటల పరిశీలన

- మండల వ్యవసాయ అధికారిని గీత

కోటపల్లి, ఆగస్టు 1, (మనం న్యూస్): గత పది రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అన్ని గ్రామా లలో పంటలన్ని నీట మునిగి నష్టం జరిగిందని రైతులు ఏవో దృష్టికి తీసుకురాగా మంగళవారం ఆమె రాంపూర్ తదితర గ్రామాల్లోని రైతు పొలాలను పరిశీలించారు. వారం రోజులుగా కురిసిన వర్షం వల్ల పంత నష్టం జరిగిందని పరిశీలించిన ఏవో గీత నష్టపోయిన రైతుల వివరాలు జిల్లా స్థాయి అధికారులకు నివేదిక అందించడం జరుగుతుంది తెలిపారు. అలాగే రైతులకు భారీ వర్షాలకు పంటలు నీట మునగకుండా ముందు జాగ్రత్తగా సూచనలు ఇచ్చారు. పొలాల్లో నీరు నిలవకుండా చిన్నపాటి కాల్వల మాదిరిగా చేస్తే కొంత మేలు జరుగుతుందని నీరు వెళ్లకుండా మొలకల మధ్య నిలిస్తే మొక్కలు పాడయ్యే అవకాశం ఉందని అన్నారు.





## గ్రామాల్లో పర్యటించిన కేంద్ర బృందం

కోటపల్లి, ఆగస్టు 1, (మనం న్యూస్): స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కరించుకొని ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు నిర్మించుకొని ప్రతి గ్రామాన్ని స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని కేంద్ర బృందం సూచించింది ఇందులో భాగంగా కోటపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు స్వచ్ఛత వైపు పరుగులు పెడుతున్నటువంటి గ్రామాలను మంగళవారం కేంద్ర బృందం సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం శివయ్య, సీసీలు భీమ్లా నాయక్ సంజీవ్ కుమారులు తదితరులు ఉన్నారు.

## చెరువు కట్టపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీ, ఒకరి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు



దౌల్తాబాద్, ఆగస్ట్ 1, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రములోని మంగళవారం చెరువు కట్ట దగ్గర ఎదురు ఎదురుగా వస్తున్నా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడం జరిగింది. దీంతో సంగయపల్లి గ్రామానికి చెందిన షాబుద్దీన్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రంగా గాయ పడ్డాడు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ఈ వ్యక్తి నందారం గ్రామానికి చెందినట్లు సమాచారం మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## అభివృద్దే లక్ష్యంగా పని చేద్దాం

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్, ఆగస్టు 1, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,మంగళవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ నియోజకవర్గం పరిధిలోని మండలాలు మరియు గ్రామాల అభివృద్ధికి 8,86,50,000/- రూపాయలు ఎనిమిది కోట్ల యెనభై ఆరు లక్షల యాభై వేలు నిధులు మంజూరు చేస్తూ... ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు, అభివృద్ధి పనులపై వినతి పత్రం



ఎల్బీనగర్, ఆగష్టు 1, (మనం న్యూస్): ఎల్బీనగర్ నియోజకవర్గం, గడ్డిఅన్నారం డివిజన్‌లోని లలితానగర్ నూతన కార్య వర్గం అధ్యక్షులు మార్గం రమేష్, ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస రావు,మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్, స్థానిక శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మంగళవారం కలిసి కాలనీ అభివృద్ధి పనుల, కాలనీ సమస్యల గురించి వినతి పత్రం అందజేయడం జరిగినది. కోణార్క్ రోడ్ కాలనిలోనికి వచ్చే అప్రోచ్ రోడ్డుకు ఇరు వైపులా తోపుడు బండ్లు, షాప్ వాళ్ళు రోడ్లపై అడ్డంగా పెట్టడం, మెట్రో పరిసర కాలనీ ప్రాంతంలో రాత్రి పూట ఆడవాళ్ళ అసాంఘిక కార్యక్రమాలు, విపరీతంగా పెరిగిన చెట్లు కొమ్మలు గురించి వివరాలను ఎమ్మెల్యేకు తెలియజేయండం జరిగింది. ఈ కార్యక్ర మములో జాయింట్ సెక్రెటరీ ఎస్.ఆర్ శ్రీనివాస్‌రావ్, కోశాధికారి ఏ.వి నర్సింహ మూర్తి, బాలరాజు యాదవ్, శంకర్, తధితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీఓను కలిసిన ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, ఆగష్టు 1, (మనం న్యూస్): అశ్వారావుపేట నియోజకవర్గంలో 6గ్రామాల పోడు భూములకు పాస్ పుస్తకాలు ఆగిన నేపథ్యంలో వాటిని ఏర్పాటు చేయాలని అశ్వారావుపేట శాసనసభ్యులు మచ్చ నాగేశ్వరరావు ఐటిడిఏ పిఒ ప్రతీక్ జైన్‌ను మంగళవారం కలిశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పిఒ 15రోజుల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో 6గ్రామాల్లో సర్వే చేసినప్పటికీ పోడు భూమి పాస్ పుస్తకాలు ఒక్కరికీ కూడా రాలేదు. పోడు రైతులను తీసుకొని ఎమ్మెల్యే భద్రాచలం వెళ్ళారు. ముందుగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌ని మర్యాదపూర్వకంగా బోకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం విషయాన్ని వారికి తెలిపి వినతి పత్రాన్ని సమర్పించారు. సానుకూలంగా స్పందించిన పిఒ 15రోజుల్లో 6గ్రామాలకు పోడు భూమి పాస్ పుస్తకాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,ఎంపీపీ సోయం ప్రసాద్,ఎర్ర వసంత్ రావు, పమార్తి వెంకటేశ్వరరావు, మొండివర్రే శివ,సోడెం గంగరాజు, దొడ్డ ప్రసాద్, గండుగులపల్లి ఉప సర్పంచ్ శాంతి,పాలకుర్తి ప్రసాద్, తుర్రం శ్రీను, ఎర్రగుంట రాము,సర్పంచ్ కారం సుధీర్, చౌటుగూడెం సర్పంచ్, గుట్టగూడెం సర్పంచ్,ఆదివాసీ నాయకులు ఊకె రవి, సోహేల్,తదితరులు ఉన్నారు.

## 300 మందికి అల్పాహార వితరణ



ఎల్బీనగర్, ఆగస్టు 1, (మనం న్యూస్): లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాదు సత్యం ఆధ్వర్యంలో లియో కాచం తన్మయి జన్మదిన సందర్భంగా మీల్స్ ఆన్ బ్రేక్ ఫాస్ట్ బ్రేక్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని చైతన్యపురి నందు నిర్వహించడం జరిగింది అని డా లయన్ కాచం సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సత్యం ఆధ్వర్యంలో ప్రతినిత్యం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా ఉన్నట్లు తెలిపారు. మంగళవారం 300 మందికి అల్పహార వితరణతో పాటు నిరుపేద విద్యార్థిని కుమారి వైష్ణవి ఠాకూర్ ఇంజనీరింగ్ చదువుల కోసం రూ .10000 ఆర్థిక సాయాన్ని డిస్ట్రిక్ట్ హోనొరింగ్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ మందడి భరత్ రెడ్డి , లయన్ శర్మ,లయన్ రమేష్,లయన్ ఏక సాయి, ,లయన్ సాగర్ ,లయన్ లోకేష్,లయన్ శ్రీధర్,లయన్ వినయ్ బాబు, లయన్స్ క్లబ్ చైతన్యపురి సభ్యులు శివ, లియో సంతోష్, లియో శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జేబీ గ్రూప్ అధినేతకు శుభాకాంక్షలు తెలిపిన బాలకృష్ణ



ఎల్బీనగర్, ఆగష్టు 1 (మనం న్యూస్): 15 ఏళ్లుగా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినందుకు జే బీ గ్రూప్ అధినేత జగల్ రెడ్డి కి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ సౌత్ ఇండియా ఇంచార్జ్ పేరూరు బాలకృష్ణ శుభా కాంక్షలు తెలిపారు. జేబీ సంస్థ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో వినియోగ దారులకు మరిన్ని సేవలు అందించే దిశగా అడుగులు ముందుకు వేయాలని అన్నారు. నానాటికీ పెరుగుతున్న స్థిరాస్తి రంగంలో విజయవంతంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అశోక్ రావు, గిరిబాబు, విజయ రెడ్డి, తిరుపతి, ఆంజనేయులు, అలాగే టీమ్ లీడర్స్ మధుకర్, సురేష్, చెంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి నూతన బోరు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



పరిగి, ఆగస్టు 1, మనం న్యూస్: పరిగి పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా మౌలిక వసతులను కల్పించడంలో పెద్దపీట వేసామని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన ఇవాళ పరిగి పట్టణ కేంద్రంలో 12వ వార్డులో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించడంలో భాగంగా నూతన బోరు పనులను ఇవాళ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు పట్టణ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# క్విట్ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు






మఠంపల్లి/గరిడేపల్లి,ఆగస్టు1,మనం న్యూస్‌: మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ... భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేఖంగా జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ దేశాన్ని కాపాడుకుందాం అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం భారతదేశంలో అనేక కార్మికుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి పార్లమెంట్ బయట లోపల అనేక చట్టాలు చేయడం జరిగిందన్నారు. నిరంకుశ మోడీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ల పేరుతో కార్మికుల చట్టాలన్నింటిని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు తక్కువ ధరకు అందించాలని కోరారు. అనంతరం భవన నిర్మాణ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. రఘునాథపాలెం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా సన్నగుండ్ల చిన్నజాన్, ఉపాధ్యక్షుడిగా హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా ఆలీబాబ, సహాయకార్యదర్శిగా ఎస్కే బాల్‌సైదా, కోశాధికారిగా చలవదు వెంకటసుబ్బారావు, 5గురిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, కార్యదర్శి సన్నిగుండ్ల పెద్దజాన్ తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో....** మండల పరిధిలోని గడ్డిపల్లిలో ఐఎఫ్‌టీయు జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు తురక శ్రీను పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ల పేరుతో కార్మికుల చట్టాలన్నింటిని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేస్తుందని, బిఎస్ఎన్ ఎల్‌లు,ఎల్ఐసి రైల్వేను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధంగా చర్యలు చేపడుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రజాకార్మిక వ్యతిరేఖ విధానాలను అలంభిస్తున్నాడని, హమాలీ కార్మికులకు పనిభద్రత సౌకర్యం కల్పించి, ప్రమాధ భీమాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న కలెక్టరేట్ ధర్నాలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల అంజయ్య, నరేష్, లింగయ్య, పెద్దలింగయ్య, సుందరయ్య, ఏడుకొండలు, పిచ్చయ్య, సైదులు, వెంకటేశ్వర్లు, రామనర్సయ్య, ఎల్లయ్య, చంద్రయ్యలు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



సూర్యాపేట టౌన్, ఆగస్టు 1, మనం న్యూస్ : ప్రజలు తమ పరిసర ప్రాంతాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని 27వ వార్డు కౌన్సిలర్ చిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ అన్నారు. మంగళవారం విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం వార్డును మున్సిపల్ సిబ్బందితో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రజలు తమ ఇండ్లలో చెత్త చెదారం ఉంచుకోకుండా చూసుకోవాలని, తమ పరిసరాలలో నీరు నిలువలేకుండా చూసుకోవాలి, దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని తెలిపారు. దోమలు ఎక్కువగా ఉండటం మూలంగా విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. సీజనల్ వ్యాధుల రాకుండా నీటి నిలువల వద్ద ఆయిల్ బాల్స్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు పద్మా, సునీత, సిబ్బంది శ్రీలత, నాగమణి, రేష్మ, ఆశ కార్యకర్తలు, ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ కుటుంబానికి బియ్యం అందజేత



తిరుమలగిరి ఆగస్టు 01 మనం న్యూస్‌: ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందిన స్థానిక అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఊడుగు లక్ష్మమ్మ కుటుంబానికి మంగళవారం ఇమ్మడి సోమనర్సయ్య 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, విశ్వేశ్వర్‌రావు, పద్మారెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, డా.సురేష్‌యాదవ్, రామచందర్‌గౌడ్, యాదగిరి, రోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో పారిశుధ్య పనులు



తిరుమలగిరి ఆగస్టు 01 మనం న్యూస్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి ఆదేశానుసారం మంగళవారం పారిశుధ్య పనులను నిర్వహించారు. వానకాలం సీజన్ కాలానికి ముందుగా రైతు సోదరులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కూమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓయులో డాక్టరేట్ సాధించిన మండల వాసి



పెన్‌పహాడ్ ఆగస్టు 01 మనం న్యూస్‌: మండల పరిధిలోని నారాయణగుడెం గ్రామానికి చెందిన నకిరేకంటి మధు ఉస్మానియా యూనివర్సిటి డాక్టరేట్‌ను ప్రధానం చేయడం జరిగింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిప్లామెంట్, డీప్ లెర్నింగ్, బెస్ట్ డాటా ఎనాలసిస్, ఫర్ సెక్యూర్ ఆన్‌లైన్ సోషియల్ నెట్‌వర్క్ ఫ్రేమ్ వర్క్ అనే అంశంమీద పరిశోధన గ్రంథాన్ని సమర్పించగా తనకు డాక్టరేట్ అవార్డు వచ్చిందని మంగళవారం ఒక ప్రకటనలో డా. మధు తెలిపారు. గతంలో కూడా వివిధ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జర్నల్స్ రాశారు. ఈ సందర్భంగా మధు తల్లిదండ్రులు వెంకటయ్య మాణిక్యమ్మలకు, మామ అక్కలకు పరిశోధన సూపర్‌వైజర్ బిబి నర్సింహ ఐటిబిఓఎస్ వెంకట దాస్, ఐటి డీన్‌ప్రో సుధా, ఎడిడి శ్యామల ఇతర టీచింగ్, నాన్ టీచింగ్, బంధు మిత్రులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నప్పటి నుండి కష్టపడే తత్వం ఉండే మధుకు పలువురు అభినందనలు తెలిపారు.

## అడిషనల్ ఎస్పీగా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



సూర్యాపేట ఆగస్టు 01 మనం ప్రతినిధిః సూర్యాపేట జిల్లాకు అడిషనల్ ఎస్పీగా మేక నాగేశ్వరరావు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌ను మార్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.... సిబ్బంది సంక్షేమానికి శాంతి భద్రతల రక్షణకు కృషి చేయాలని సూచించారు.

# కేసీఆర్ పాలనలో అర్చకులకు ఆదరణ : మంత్రి





సూర్యాపేట ఆగస్టు 01 మనం ప్రతినిధిః తెలంగాణ సాధించుకున్నాక సిఎం కేసిఆర్ ప్రభుత్వం ఏర్పడటంతో రాష్ట్రంలోని అర్చకుల ఆధరణ పెరిగిందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మన్నెం సదాశివరెడ్డి ఫంక్షన్‌హాలులో ఉమ్మడి నల్లగొండ జిల్లా దూపదీప నైవేద్య అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...... అన్నం పెట్టె రైతులకు, ఆశీర్వదించే అర్చకులకు స్వరాష్ట్రంలో ఆధరణ పెరిగిందని అన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఉన్న ఆధరణలో మార్పులను గమనించాలని, 2014కు పూర్వం 70 ఏండ్లుగా అన్నం పెట్టె రైతు తాను రైతునని చెప్పుకోడానికి, అర్చకత్వం చేస్తున్నామని చెప్పుకోడానికి బిడియ పడే పరిస్థితి నుండి నేడు తల ఎత్తుకొని చెపుకునే స్థాయికి తెలంగాణ సమాజం చేరుకుందని, తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రూపొందించిన ప్రణాళికలే కారణమని, అటువంటి మార్పులకు, పండితోత్తములైన అర్చకులు జన బహుళ్యాంలోకి తీసుకెళ్లాలని సూచించారు. జరుగుతున్న అభివృద్ధికి మీరే సాక్షులని కర్త క్రియ కర్మ పాత్రలు పోషిస్తున్న ఘనపాటిలు మీరేనని అటువంటి మీ ఆశీర్వాదాలు నిండు మనసుతో సిఎం కేసిఆర్‌కు నిరంతరం ఉండాలని పేర్కొన్నారు. ఎన్నో అవంతారలను అధిఘమించి బ్రహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన దీపదూప నైవెధ్యం పేరుతో గౌరవ వేతనాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రిదేనని కొనియాడారు. అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ, సిఎం కేసిఆర్ నేతృత్వంలో నిరంతరం విద్యుత్‌ను అందిస్తు రికార్డును సృష్టించిందని అన్నారు. ఉచిత 24 గం. కరెంట్‌తో పాటు గృహ, వాణిజ్య, వర్తక, వ్యాపార, పరిశ్రమలకు 24 గం. విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్రమని పేర్కొన్నారు. అంతకుముందు బ్రాహ్మణులు వేద మంత్రాల మధ్యన శాస్త్రోత్తంగా పూర్ణకుంభంతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, రామలింగేశ్వర శర్మ, గోపి కృష్ణమాచార్యులు, హరికిషన్ శర్మ, లక్ష్మి నర్సయ్య, ఫణికూమార్ శర్మ, ప్రసాద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో వ్యవసాయరంగం అభివృద్ధి



సూర్యాపేట టౌన్ ఆగస్టు 01 మనం న్యూస్‌: స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ముఖ్య మంత్రి కేసిఆర్ ఆయన నేతృత్వంలో సమూలంగా అభివృద్ధి చేస్తున్నారని జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని నారాయణగౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యలయంలో జడ్పీ 3వ స్థాయి సంఘ (వ్యవసాయ) సమావేశంలో చైర్మన్‌గా అధ్యక్షత వ హించారు. ఈ సందర్భంగా మాటాడుతూ..... సూమారు 400 కిలోమీటర్ల దూరం నుండి సూర్యాపేట జిలాకు కాళేశ్వర జలాలను ఇక్కడి పంటపొలాలకు అందించడం జరిగిందని, అదే విధంగా దేశ వ్యవసాయ రంగంలో రాష్ట్ర వ్యవసాయం పోటి పడుతు ఒదని, ధాన్యం ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు. అయితే దీనికి కారణం అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారం ఉండటం మూలంగానే సాధ్యమైందన్నారు. రైతులు కేవలం వరి, పత్తి పంటల పైనే ఆధార పడకుండా ఇతర పంటలను పండించాలని తెలిపారు. పండ్ల తోటలు, డ్రాగన్ ఫ్రూట్, ఆయిల్ ఫామ్ పంటలను పండించాలని ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. అదే విధంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సాధారణ లబ్ధిదారులకు 40 శాతం, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు 60 శాతం సబ్సిడి కలదని పేర్కొన్నారు. మూడో సంఘ స్థాయి సమావేశాన్ని మరోకసారి చైర్ పర్సన్ గుజ్జా దీపికా ఆధ్వర్యంలో నిర్వహించేలా కలెక్టర్‌ను కొరనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్ కూమార్, వివిధ శాఖల అధికారులు, జడ్పీటిసిలు మామిడి అనిత, నల్లపాటి ప్రమీల, దూపాటి అంజలి, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## అరకొర జీతాలతో జీవనం

సూర్యాపేట టౌన్, ఆగస్టు 1 మనం న్యూస్‌: గత 20 ఏండ్ల నుండి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లోనే సెక్యూరిటీ గార్డ్‌లుగా, వాచ్‌మెన్‌లుగా, అటెండర్లుగా ఔట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్నామని ఇకనైన తమను ప్రభుత్వం గుర్తించి రెగ్యూలర్ చేయాలని కోరుతూ ఔట్ సోర్సింగ్ యూనియన్ సభ్యులు వ్యవసాయ మార్కెట్ కార్యలయం సెక్రటరీ ఎండి ఫసియోద్దీన్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... 20 ఏండ్లుగా ఇక్కడే అరకొర జీతాలతో జీవనం సాగిస్తున్నామని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తమను గుర్తించి క్రమబద్దీకరించాలని కోరారు. అనంతరం కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్య దర్శులు లూనావత్ విజయ్, నామ సైదులు, సభ్యులు నోముల వెంకటయ్య, దొమల వెంకట రమణయ్య, తూడి యాదయ్య, శ్రీనివాస్, భాగ్యమ్మ, చిన్ని, రమేష్, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాటసారులకు అల్పాహారం పంపిణీ



సూర్యాపేట టౌన్, ఆగస్టు 01 మనం న్యూస్‌: గండూరి రామసామి జానకమ్మ, సత్యానారాయణ, జోనాల జ్ఞాపకార్థం 365 రోజుల పాటు బిఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి కృపాకర్ తన సొంత ఖర్చులతో రోగులకు అల్పాహారం అందించడంలో భాగంగా మంగళవారం స్థానిక కొత్తబస్టాండ్ వద్దగల ఫ్లైఓవర్ కింద దాదాపు 300 మంది బాటసారులకు ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఇటివల వర్షాలతో నష్టపోయిన వరదబాధితులు, మృతి చెందిన వారికి ఆర్థిక సాయం అందజేసిన సిఎం కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతు 43వేల మంది ఆర్టీసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తు ఆర్‌టిసిని ప్రభుత్వంలో వీలినం చేశారని, రూ. 60వేల కోట్లతో మెట్రో రైల్ విస్తరణ పనులకు అనుమతిని ఇచ్చిన సిఎం కేసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి జగదీష్‌రెడ్డిని పేట ప్రజలు గెలిపించి, మూడవ సారి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలకోట లక్ష్మయ్య, శ్రీనివాస్, సతీష్, శ్రీనివాస్, నవీన్, సతీష్‌కూ మార్, వెంకటేశ్, మధృలాకర్, కళ్యాణ్, స్ఫూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బాపురావుపై ఫిర్యాదు



పాలకీడు, ఆగస్టు1,మనం న్యూస్ : లాంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని వ్యాఖ్యనిచ్చిన బీజేపీ ఎంపీ సోయం బాపురావుపై చర్యలు తీసుకోవాలని గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి కెళావత్ మధు నాయక్ పాలకీడు మండల పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగపరమైన వచ్చినటువంటి ఎంపీ హోదాలో ఉండి రాజ్యాంగాన్ని అగౌరపరిచి అవమానం చేస్తున్నారని అన్నదమ్ముల్లాగా కలిసి ఉండే గిరిజనులను తన రాజకీయ స్వలాభం కోసం కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని, తెలంగాణను మరో మణిపూర్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్న ఆదిలాబాద్‌ఎంపీ సోయం బాపురావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా బీజేపీ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్‌నాయక్, ఆర్‌పినాయక్, శివానాయక్, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

## విశిష్ట శక్తులంటు మోసం చేస్తున్న వ్యక్తుల అరెస్టు



సూర్యాపేట టౌన్ ఆగస్టు 01 మనం న్యూస్‌: తమ వద్దనున్న రాగి నాణానికి విశిష్ట శక్తులు ఉన్నాయని నమ్మబలికి మోసం చేస్తున్న వ్యక్తులను మంగళవారం అరెస్టు చేసినట్లు సిఐ రాజ శేఖర్ తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలను పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరిస్తూ....... స్థానిక వ్యవసాయ మార్కెట్‌లోని పశువుల సంత వద్ద అనుమానస్పదమైన వస్తువులతో ఒక పురుషుడు, మహిళా ఉన్నారని నమ్మదగిని సమాచారంతో డీఎస్పీ నాగభూషణం ఆదేశాల మేరకు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ శేఖర్ ఆధ్వర్యంలో ఎస్సై యాకూబ్, క్రైం సిబ్బంది కృష్ణయ్య, కర్ణాకర్, సైదులు, ఆనంద్ పశువుల సంత వద్దకు వెళ్లి అక్కడ ఉన్న పురుషుడు, మహిళను పట్టుకుని తనిఖీ చేయగా నిందితుల నుండి ఒక ప్లాస్టిక్ డబ్బాలోని రాగి నాణెం, కత్తెర ఉండటంతో వారిని విచారించగా దండు సౌజన్య, ఎస్కే హజార్ అని తేలిందని అన్నారు. గతంలో సౌజన్య మృతి చెందక ముందు తనతో ఈ రాగి నాణెంకు విశిష్ట శక్తులు ఉన్నాయని చెప్పారని, దీని విలువ బయటి మార్కెట్‌లో లక్షల కోట్లు ఉంటుందని నమ్మబలికి మోసం చేసి డబ్బును సంపాదించవచ్చునని చెప్పాడని, అయితే అప్పట్లో తన భర్త ఇదే తరహాలో ప్రయత్నించేవాడని, ఇటివల భర్త రామారాజ్ మృతి చెందటంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో తనకు పరిచయస్తుడు, మిర్యాలగుడెంకు చెందిన వ్యక్తి ఎస్‌కె అజార్‌వుద్దీన్ సహాయంతో పేటకు చెందిన ఒక వ్యక్తికి మాయ మాటలు చెప్పి నాణెమును పరీక్షించిచూపించి, ఈ నాణానికి రూ. 10 లక్షలు బేరం మాట్లాడుకుని, గతంలో రూ. 6,5000 వేలు తీసుకుని, మిగిలిన డబ్బును మరోకసారి రాగి నాణాన్ని పరీక్షించి కొనుగోలు దారుడైన వ్యక్తికి అందజేసే క్రమంలో నిందితులను పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. నిందితుల నుండి ఒక కత్తెర, నాణెం, సూదిదారం, రూ. 50వేలను స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందనారు.

## ఎయిడెడ్ కళాశాలను ప్రభుత్వ కళాశాలగా మార్చు చేయాలి



సూర్యాపేట టౌన్ ఆగస్టు 01 మనం న్యూస్‌: పట్టణములోని శ్రీ వెంకటేశ్వర డీగ్రీ ఎయిడెడ్ కళాశాలను ప్రభుత్వ కళాశాలగా మార్చాలని పిడిఎస్‌యూ జిల్లా అధ్య క్షుడు పోలేబోయిన కిరణ్ కలెక్టరేట్‌లో అధనపు కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతి పత్రంను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ కళాశాలను అమరావతి వెంకట నరసయ్య ఉచితంగా కళాశాల కొరకు 82 ఎకరాలను 1971లో ఇవ్వ డం జరిగిందని, గత 52 సంవత్సరాలుగా నడుస్తున్న కళాశాల స్థలం ను ఇతర విద్యా సంస్థలకు వాడటం వలన భవిష్యత్‌లో డీగ్రీ విద్యా ర్థులకు తీవ్రమైన నష్టం జరిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పేద విద్యార్థులు విద్య నభ్యసించేందుకు ప్రభుత్వం చోరువ చూపి ప్రభుత్వ కాలేజీగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పిడమర్తి భరత్, ప్రవీణ్, పరమేష్, ప్రశాంత్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సంబరాలు

- కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



హుజురాబాద్ రూరల్, జులై 01, (మనం న్యూస్) : ఆర్టీసీ సంస్థ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని హర్షిస్తూ మంగళవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఆర్టీసి కార్మికులు కలిసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఆర్టీసి డిపో మేనేజర్ పి.అర్పిత, కౌన్సిలర్లు ముత్యం రాజు, శ్రీనివాస్ గౌడ్, కుమార్, తిరుమల, సురేందర్ రెడ్డి, రమేష్, పావని, డిష్ రమేష్, ఆర్టీసీ కార్మికులు కుడికాల అశోక్ బాబు, దేవేందర్ రెడ్డి, శివ, రతన్ సింగ్, సాధుల కిషోర్, రాజమౌళి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో కాంగ్రెస్ నాయకుల ధర్నా



గోదావరిఖని, ఆగష్టు 01 (మనం న్యూస్) : గోదావరిఖనిలోని మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ముందు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగుండం కార్పోరేషన్ పరిధిలోని వివిధ డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఇస్తానన్న 100 కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకార్పోరేషన్‌లో నిధులు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, కేసీఆర్,కేటీఆర్ లు కార్పోరేషన్‌కు ఇస్తానన్న 100కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే కార్పోరేషన్ అభివృద్ధికి 100కోట్ల నిధులను మంజూరు చేయించాలని లేని పక్షంలో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఎస్సీ, బీసీ, మైనారిటీ, మహిళా, యువజన కాంగ్రెస్ నాయకులు , సోషల్ మీడియా వారియర్స్‌లతో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన జమ్మికుంట గురుకుల విద్యార్థులు



జమ్మికుంట, ఆగష్టు 1(మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలోమంగళవారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గెలుపొంది, రాష్ట్రస్థాయి పోటీలకు జమ్మికుంట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఎంపికయ్యారు .గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న ఎస్ వంశీ 100 మీటర్ల పరుగు పందెంలో తన ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని, 400 మీటర్ల పరుగు పందెంలో వెండి పథకాన్ని సాధించాడు. అండర్ 18 విభాగంలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న డి. అభిలాష్ జావెలిన్ త్రోలోవెండి పథకాలను సాధించి ఈనెల ఏడవ తేదీన హనుమకొండ జిల్లా కేంద్రంలోని జవహర్లాల్‌నెహ్రూ స్టేడి యంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తమ పాఠశాల, కళా శాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభకనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల ప్రిన్సిపల్‌కు మారస్వామి విద్యా ర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి కుమార్ స్వామితో పాటు ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ సుమన్, పిఈటిఎస్ రాజేం దర్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బౌద్ధ శిలాసంపద మ్యూజియానికి స్థల పరిశీలన చేసిన మంత్రి,ఎమ్మెల్యే



నడిగూడెం, ఆగస్టు 01, (మనం న్యూస్): మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న బౌద్ధ క్షేత్ర శిల సంపదను రక్షించేందుకు నూతన మ్యూజియం ఏర్పాటు చేయాలని మంగళవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్‌లు స్థల పరిశీలన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బౌద్ధ క్షేత్ర గుట్టు కింద మ్యూజియంలో ఏర్పాటు చేస్తే సందర్శకులకు అందుబాటులో ఉండడమేకాకుండా యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. మ్యూజియంలో ఉన్న శిలా సంపదను రక్షించేందుకు తాత్కాలిక భవనం ఏర్పాటు కొరకు యుద్ద ప్రాతిపదకన నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న మ్యూజియం భవనం శిథిలావస్థలో ఉండడంతో ముందు జాగ్రత్తగా నూతన భవనం నిర్మించి శిలా సంపదను తరలించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్కియాలజిస్ట్ ప్రిన్సపల్ సెక్రటరీ శైలజ, రామయ్య, జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, డిప్యూటి డైరెక్టర్ ఇంజనీరింగ్ విభాగం బి. నారాయణ, డిప్యూటి డైరెక్టర్ ఇంజనీరింగ్ విభాగం బి. నారాయణ, డిప్యూ డైరెక్టర్ మ్యూజియమ్స్ పి. నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ డి. బుజ్జి, ఆర్డీవో వీరబ్రహ్మచారి, తహసిల్దార్ హరిచంద్రప్రసాద్, సర్పంచ్ గట్టు నర్సింహారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పొదిల రమేష్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు పేరాల యాదగిరి, మల్యాల అశోక్, బోయిని లింగమల్లు, సత్తిరెడ్డి, చిలుకూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలి

- స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 01, (మనం న్యూస్) : విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, అవగాహన పెంపొందించేందుకే కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగిందని, విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.మంగళవారం ఆయన చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో పర్యటించి, హరితహారం ప్లాంటేషన్, మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపడుతున్న పనుల పురోగతి, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ షెడ్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మొదటగా మల్యాల గ్రామ శివారులో రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్ని మొక్కలు నాటారో, మొక్కల సంరక్షణ ఎలాచేపడుతున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎక్కడెనా మొక్కలు చనిపోయి ఉంటే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 20 లక్షల రూపాయలతో విద్యుత్ సరఫరా, డ్రింకింగ్ వాటర్, మేజర్, మైనర్ రిపేర్ పనులు, డైనింగ్ హాల్ పనులు చేపడుతున్నట్లు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈజీఎస్‌లో భాగంగా 3 లక్షల రూపాయలతో చేపట్టిన టాయిలెట్లు నిర్మాణం చివరి దశలో ఉందని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా పనులన్నీ పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల తీరును కలెక్టర్ పరిశీలించారు. కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమంలో భాగంగా కంప్యూటర్ తరగతులు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అనే వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, అవగాహన పెంపొందించేందుకే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ అన్నారు. క్రమం తప్పకుండా కంప్యూటర్ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయుడిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 60 పాఠశాలల్లో ఈ కార్యక్రమంనిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమ అమలు తీరును జిల్లా విద్యాధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా కేంద్ర బృందం పర్యటనకు సర్వసన్నద్ధంగా ఉండాలని అన్నారు.గ్రామంలోని ప్రజలందరికీ తడి, పొడి చెత్త నిర్వహణ, స్వచ్ఛ సర్వేక్షన్ కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించాలని సర్పంచ్‌ను, గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అలాగే పీఎంఎఫ్ఎంఈ పథకంలో భాగంగా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ గురించి అవగాహన కల్పించి జీవనోపాధి అందించే యూనిట్లను ఏర్పాటు చేసుకునేలా చూడాలని సూచించారు. దీనిపై ఐకెపి సీసీలతో సమావేశం నిర్వహించాలని ఎంపీడీఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, పంచాయితీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, అడిషనల్ డీఆర్డీఓ మదన్ మోహన్, ఎంపీడీఓ రవీందర్, తహశీల్దార్ మజీద్, ఏపీడీ నర్సింహులు, ఎంపీఓ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ నిర్ణయం హర్షణీయం

- మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

వేములవాడ టౌన్, ఆగస్ట్ 01, (మనం న్యూస్): కేబినెట్ సమావేశంలో ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి అన్నారు. ఈ సందర్భంగా వేములవాడ బస్ డిపో కార్మికులు కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో భవిష్యత్తులో మంచిగా ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో కాలేశ్వరం ప్రాజెక్టు తీసుకవచ్చి కోటి ఎకరాల మాగాణి చేసినందుకు ఎన్నో వేల కోట్ల నిధులు తీసుకవచ్చి అభివృద్ధి పథంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో తీసుకపోతున్నారని కొనియాడారు. నియామకాల విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక నియమాకాలు చేపట్టుకుంటూ ముందుకు వెళుతుందని అన్నారు.మిగతా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మురళి కృష్ణ, జడ్పిటిసిలు రవి, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, కౌన్సిలర్లు జోగిని శంకర్, నరాల శేఖర్ నాయకులు, ఆర్టీసీ కార్మికులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పనితీరుతోనే బీఆర్ఎస్‌లో చేరికలు

- బీఆర్ఎస్‌కు పార్టీ కార్యకర్తలే మూల స్తంభాలు



వెల్గటూర్, ఆగస్టు 01, (మనం న్యూస్) :ప్రభుత్వ పనితీరుతోనే బీఆర్ఎస్ పార్టీలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున చేరుతున్నారని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీకి మూల స్తంభాలనీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.మంగళ వారం మండలంలోని రాజారాం పల్లి గ్రామంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుల్లకోట గ్రామానికి చెందిన 100మంది, చర్ల పల్లి గ్రామానికి చెందిన 30 మంది మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో పార్టీలోకి రాగా మంత్రి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి కే ప్రతిపక్ష నేతలు కూడా బీఆర్ఎస్ లోకి క్యూ కడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, ఎంపీపీ కునమల్ల లక్ష్మి లింగయ్య, ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, ఫ్యాక్స్ చైర్మన్ గూడ రామ్ రెడ్డి, బీ ఆర్ ఎస్ అధికార ప్రతినిధి తిరుమలా చారి, పడిదం వెంకటేష్, ఏలేటి కృష్ణారెడ్డి, గెల్లు శేఖర్ మారం జలంధర్ రెడ్డి ,రేండ్ల కృష్ణ ,వనం రమణ, చేరె శ్రావణ్, శ్రీనివాస్ ,తిరుపతి, మల్లేష్, రాజు ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తా

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని,ఆగష్టు 01, (మనం న్యూస్): ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగ ళవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని రామగుండం కార్పొరేషన్ ఆటో అసోసియేషన్ కార్యాలయం అడ్డా వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం,ప్రవేటు పరంగా ఉద్యోగాలు లభించని పక్షంలో నిరుత్సాహపడకుండా ఆటో డ్రైవర్లుగా స్థిరపడి కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో డ్రైవర్‌కు అభినందనలు తెలిపారు.ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఇన్సూరెన్స్, డ్రెస్ కోడ్‌లపై నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఆటో డ్రైవర్ల కష్టాలు నిబ్బందులను సీఎం కేసీఆర్‌కు వివరిస్తానని, ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చి కీలకమైన పాత్రను ఆటో డ్రైవర్ పోషిస్తున్నారన్నారు. అంతే కాకుండా ఆటో యూనియన్ అడ్డాల వద్ద రీడింగ్ రూమ్ సౌకర్యంను కల్పించడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో ఆటో డ్రైవర్ల సంక్షేమానికి అభివృద్ధికి ఎల్లవేళలా చేదోడువాదోడుగా నిలుస్తానన్నారు.ఈ సందర్భంగా సీనియర్ డ్రైవర్లు చిట్టి పెళ్లి రాజయ్య, ఎండి షరీఫ్, కూనారపు ప్రసాదలను ఆయన ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, యూనియన్ నాయకులు తానిపర్తి గోపాల్ రావు, దయానంద్ గాంధీ, జాహేద్ పాష, ఈర్ల అయిలయ్య, నీలారపు రవి, యూనియన్ అడ్డా అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## గొర్ల పంపిణీ చేసిన సుడా చైర్మన్ జివి



శంకరపట్నం, ఆగష్టు1 (మనం న్యూస్):శంకరపట్నం మండలంలోని అర్కండ్ల గ్రామంలో రెండవ విడత గొర్ల పంపిణీనీ మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సూడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలకు అన్ని మతాలకు ఐక్యతతో ఇలాంటి భేదాలు లేకుండా అందర్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజల కొరకు నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్ హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ల వీరస్వామి, ఎంపీడీవో బషీరుద్దీన్ , అర్కన్ల గ్రామ సర్పంచ్ చెర్ల అనిత శ్రీనివాస్ గ్రామపంచాయతీ పాలకవర్గం వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వినోద్‌కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే రమేష్

- వర్షనష్టానికి నిధులు మంజూరు చేయాలని వినతి
- ఎమ్మెల్యే రమేష్ బాబు



వేములవాడ, ఆగస్ట్ 01, (మనం న్యూస్): రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌ను వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జీలు, దెబ్బతిన్న పంటలకు అధిక మొత్తంలో నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వినోద్ కుమార్ వెంటనే, రోడ్లు, పంచాయితీ రాజ్ శాఖా ఇంజనీర్ ఇన్ చీఫ్ లతో మాట్లాడి నిధుల మంజూరు కొరకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అలాగే త్వరలో నూతన బ్రిడ్జిల నిర్మాణాల కొరకు, రోడ్ల పునరుద్ధరణ కొరకు నిధులు మంజూరీ కానున్నాయని తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి, బిసి బంధు, గృహలక్ష్మి, దళిత బంధు మొదలగు సంక్షేమ పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## గ్రూప్-3 ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి రాజేశ్వరి

మంచిర్యాల, ఆగస్టు 01 (మనం న్యూస్): రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఉద్యోగ భర్తీల నోటిఫికేషన్ దృష్ట్యా గ్రూ ప్-3 ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షల కొరకు హాజరయ్యే మైనార్టీ వర్గాల అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించను న్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా తరగతులను 60 రోజుల పాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ కార్యాలయం, హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ ఈ-మెయిల్ ద్వారా ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. పూర్తి వివరాలకు 08736 259911లో సంప్రదించాలని, తొలుత దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వి ని యోగం చేసుకోవాలని రాజేశ్వరి సూచించారు.

## ఓబిసి జాతీయ మహాసభను విజయవంతం చేయాలి

- బిసి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రమేష్

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 01, (మనం న్యూస్): అఖిలభా రత జాతీయ ఓబిసి ఎనిమిదవ మహాసభను విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూపనార్ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో మహాసభ వాల్ పోస్టర్‌ను బిసి సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన తిరుపతిలోని ఎస్‌వి యూనివర్సిటీ స్టేడియంలో ఉదయం 9 గంటల నుండి సభ జరుగనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైస్.జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించనున్న ఈ సభకు బిసిలంతా పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు గాజుల జక్కయ్య, వైరాగడి మారుతి పటేల్, గడ్డల శంకర్, అనుముల శంకర్, సిరికొండ సాయికృష్ణ, ఆవిడపు ప్రణయ్, బొట్టుపల్లి ప్రశాంత్, సైదం నాగరాజు, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వసతుల కల్పనే ధ్యేయం

- అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సాగాలి
- ప్రభుత్వం అందించే అన్నీ సౌకర్యాలు ప్రజలకు చేరాలి
- వానా కాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్




మరిపెడ, ఆగస్టు 01, (మనం న్యూస్): గ్రామాల్లో వసతుల కల్పనే ధ్యే యంగా పని చేయాలని, ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న ప్రతి సౌకర్యాం వారికి చేరేలా కృషి చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై అధికారులు ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. తొలుత ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కోట్యాతండా సర్పంచ్ పూరికి రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వానా కాలం నేపథ్యంలో రైతుల సాగుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అతి వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన పంటలకు సంబంధించిన నివేదికను త్వరిత గతిన పూర్తి చేసి ప్రభుత్వానికి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా సాగుకు సమాయత్తమవుతున్న రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. వరదల కారణంగా ధ్వంసమైన కరెంటు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లను వెంటనే మరమ్మతులు చేయాలని, వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలన్నారు. పలు గ్రామాల ప్రజాప్రతినిధులు కరెంటు సమస్యలపై ప్రశ్నలు లేవనెత్తగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వానా కాలం ఎట్టిపరిస్థితుల్లో విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అన్ని గ్రామాపంచాయతీల్లో దోమల ఫాగింగ్, డ్రైనేజీల్లో బ్లీచింగ్ చేయాలని, వైద్య శాఖ వారు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అవగాహన చేస్తూ ఉండాలన్నారు. పాము కాటు, తేలు కాటుకు సంబంధించిన మందులను అందుబాటుల ఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణులు, పిల్లలకు సరైన సమయంలో వైద్య పరీక్షలు, పౌష్టికాహార సూచనలు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. వానా కాలంలో ప్రభుత్వ విద్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలని, క్రమంతప్పకుండా పాఠశాలల్లో పారిశుధ్య పనుల చేపట్టాలన్నారు. మధ్యాహ్న భోజనం మెను ప్రకారం నాణ్యమైన పదార్థాలతో వడ్డించాలన్నారు. గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి లేకుండా, నీటి కలుషితం లేకుండా చూడాలని, లీకేజీలు మరమ్మతులు ఉన్న చోట్లను గుర్తించి వెంటనే వాటిని పరిష్కరించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. లీకేజీల నుంచి తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంటుంది కనుక అధికారులు అప్రమత్తంగా ఉంటూ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందేలా చూడాలన్నారు. పశులకు గాలికుంటు టీకాలు తప్పని సరిగా వేయించాలని, వానాకాలం వ్యాధుల బారిన పడకుండా రైతలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్ వాడీల్లో పిల్లలకు క్రమం తప్పకుండా పోషకాహారం అందించాలని, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు పొందుపరుస్తుండాలన్నారు. నాణ్యమైన పదార్థాలు ప్రభుత్వం అందిస్తోందని వాటిని లబ్ధిదారులకు సమయానికి అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మెన్ కుడితి మహేందర్ రెడ్డి, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఇన్చార్జి ఎంపీవో రామకృష్ణ, సీడీపీవో శిరీషా, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



మహబూబాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్) : పట్టణంలోని మిషన్ భగీరథ నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్ మోహన్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మిషన్ భగీరథ మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వర్షాకాల ప్రభావం వల్ల నీటి వసతి కల్పించే బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, పబ్లిక్ హెల్త్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్, మున్సిపల్ డిఈ ఉపేందర్ , ఏఈ సురేష్, మిషన్ భగీరథ పి ఆర్ జి ఎస్ పి ఎం కిషోర్ సైట్ ఇంజనీర్లు, పాల్గొన్నారు


## అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి




మహబూబాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్): జిల్లాలో ఉన్న అర్హులైన నిరుపేద దళితులందరికీ దళిత బంధు ఇచ్చి ఆదుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యనమల కిరణ్ దుడ్డేల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో మానుకోట శాసనసభ్యులు శంకర్ నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న దళితులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 సంవత్సరాలు అవుతున్న క్రమంలో ముఖ్యమంత్రి వర్యులు దళితుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చారని ఈ పథకాలు సరిగ్గా అమలు జరిగితే జిల్లాలో ఉన్న దళితులందరూ ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆత్మగౌరవతో బతకడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో లక్షకు పై చిలుకు ఎస్సీ జనాభా ఉందని రాష్ట్రంలోనే అతి తక్కువ జనాభా ఉన్న జిల్లా మానుకోట అని అన్నారు. అందుకే మానుకోట జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని రాష్టానికి రోల్ మోడల్ గా తయారు చేయాలని కోరారు.అదేవిధంగా దళిత బంధు తో పాటు అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా మంజూరు చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్, సదువాల అనిల్, అలవాల ఆనంద్, శేషం ప్రశాంత్ పడిశాల కుమార్, సోమారపు ఎల్లయ్య, రాయి కంటి సమ్మయ్య, కురువల్లి సురేష్, నూనె శ్రీనివాస్, నాతరి పరమేశ్వర్, సువర్ణపు ముతయ్య, గుమ్మడి గణేష్, నరసింహారావు, పులిపాటి నాగరాజు లాలయ్య. తదితరులు పాల్గొన్నారు.


## గిరిజనులకు స్వేచ్ఛ కల్పించిందే బిఆర్ఎస్ ప్రభుత్వం

- మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య



పెద్దవంగర, ఆగస్టు 01, (మనం న్యూస్): గిరిజనులకు స్వేచ్ఛ కల్పించింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు. మంగళవారం రోజున మండలంలోని ఎల్బి తండాలో ఈజీఎస్ నిధుల నుండి 40 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు స్థానిక సర్పంచ్ జాటోత్ తారతో కలిసి మండల పార్టీ అధ్యక్షులు ఐలయ్య ప్రారంభించారు. అనంతరం స్థానిక పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ భార్య కొద్ది రోజుల క్రితం పాము కాటు కు గురైన సందర్భంగా వారిని పరామర్శించి, ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు నాగేశ్వర్, రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ జాటోత్ కాంద్య, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు విజయపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గుగులోతు రవి, జాటోత్ పూల్ సింగ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ఆర్టిసి ప్రభుత్వంలో విలీనం పట్ల ఆర్టీసీ ఉద్యోగుల హర్షం



మహబూబాబాద్, ఆగస్టు 1, (మనం న్యూస్): టీఎస్ ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేసినందుకు గాను ఆర్టీసీ ఉద్యోగులు వర్షం వ్యక్తం చేస్తూ మహబూబాబాద్ డిపోలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆర్టీసీ బస్సు నడిపి ఉద్యోగులను ఉత్సాహ పరిచారు.

# జిల్లా అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు



మహబూబాబాద్, ఆగస్టు 1(మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టడం అభినందనీయమని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో దూరదృష్టి ఉన్న నాయకుడు అని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జివరదలకు అధికారులను, మొత్తం ప్రజాప్రతినిధులను ప్రజా క్షేత్రంలో ఉంచి అందించిన సహాయ సహకారాలు అపూర్వమని ప్రజలే చెప్పున్నారని, వెంటనే నిన్నటి కేబినెట్ సమావేశంలో భారీ వర్షంతో నష్టపోయిన ప్రజలకు సహాయం కోసం ఐదు వందల కోట్లు విడుదల చేయడం అభినందనీయం అన్నారు. ప్రత్యేకంగా మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి కంకణం కట్టుకొని జిల్లా ఇవ్వడం దగ్గర నుండీ మెడికల్ కళాశాల ఇప్పుడు హార్టికల్చర్ డిగ్రీ కళాశాల, త్వరలో ఇంజనీరింగ్ కాలేజ్ నిర్మాణం జరుపు కొనున్నామని, ఇలాంటి భాధ్యతాయుతమైన కార్యాచరణ,అభివృద్ధి కాంక్షికుడు అయిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు, కేబినెట్ మంత్రులకు ఈ సందర్భంగా బీఆరెస్ పార్టీ తరపున,ప్రజల తరపున ధన్యవాదాలు,అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. అవాకులు చేవాకులు పేల్చే ప్రతిపక్ష పార్టీల నేతలను ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామని తాము చేస్తున్న అభివృద్ధి,ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజాప్రయోజన పథకాలను క్షున్నంగా పరిశీలించి చూసి ముఖ్యమంత్రి కేసీ ఆర్ గురించి,భారతీయ రాష్ట్ర సమితి పార్టీ గురించి మాట్లాడాలని ఎది పడితే అది మాట్లాడి కేసీఆర్ పైన, వారి కుటుంబం పైన బురదజల్లేలా వ్యాఖ్యలు చేస్తే చూస్తూ వూరుకొం అని,అన్నీ ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. జాగ్రత్త, గుణపాఠం వాళ్ళే చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎడ్ల వేణు, బానోత్ హరిసింగ్,విజయమ్మ, నేతలు మంగళంపల్లి కన్నా, జెర్రిపోతుల వెంకన్న,మడత వెంకన్న, నిమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 9న గార్లలో ముత్యాలమ్మ బోనాలు

- సర్పంచ్ అజ్మీర బన్సిలాల్



గార్ల, ఆగస్టు 01, (మనం న్యూస్): ప్రతీ సంవత్సరం తెలంగాణ సాంస్కృతిలో భాగంగా శ్రావణ మాసంలో నిర్వహించే ముత్యాలమ్మ బోనాలను ఈ నెల 9వ తారీఖున నిర్వహించనున్నట్లు గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ తెలిపారు. మంగళవారంనాడు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గౌడ కుమ్మరి సాకలి కులస్తుల ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ బన్సిలాల్ మాట్లాడుతూ ఆగస్ట్ 9వ తారీఖున ముత్యాలమ్మ బోనాలు డిజే చప్పుల్ల నడమ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రతీ ఇంటి నుండి మద్యాహ్నాం 1గంటలకు బోనాలతో మహిళలు బయదేరి ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు మండ రవి గౌడ్, కోల కుమార్ గౌడ్, సంఘం సభ్యులు తోడేటి శ్రీనివాస్ గౌడ్, తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, కుమ్మరి సంఘం నాయకులు తాళ్ళూరి రవీందర్, అలువాల వీరన్న, శ్రీకాంత్, మల్లేష్ ఈఒ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మగువా ఓ మగువా.. మీకెవరు లేరు సాటి

- వరదల్లో రాత్రి, పగలు అనకుండా కష్టపడ్డ మహిళా అధికారులు
- కలెక్టర్ ప్రియాంకని ఆదర్శంగా తీసుకున్న ఆర్డిఓ, మండల స్పెషల్ ఆఫీసర్, డిఎంహెచ్ఓ
- వారి సేవల పట్ల ప్రజలు, రాజకీయ నాయకులు హర్షం



భద్రాచలం, ఆగస్టు 1, (మనం న్యూస్): ఏ పనైనా మగవారి మాత్రమే చేయగలరు అనే సమాజం నుంచి, మేము కూడా ఎందులో తక్కువ కాదని నిరూపించుకుంటున్న స్త్రీమూర్తులు నేటి సమాజంలో చాలామంది ఉన్నారు. ఆ కోవలోకే చెందినవారే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక, భద్రాచలం ఆర్డీవో రత్న కళ్యాణి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి. వైద్య ఆరోగ్య శాఖ అధికారిని శిరీష .ఈ నలుగురు అధికారులు గత కొన్ని రోజుల క్రితం భారీ వర్షాలు, వరదలతో జిల్లా జిల్లా ప్రజలు భయాందోళనలకు గురవుతున్న సందర్భంలో మేమున్నాము అనే భరోసా వరద బాధితులకు ,ప్రజలకు కల్పించారు. వీరి సేవల పట్ల ప్రజల కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, ఏజెన్సీలో భారీ వరదలు సంభవించాయి. ఈ రెండు విధాలుగా ప్రకృతి విలయానికి ప్రజలు అల్లాడిపోయారు. గంట, గంటకు పెరుగుతున్న గోదావరి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను లెక్కచేయకుండా రాత్రి పగలు అనే సమయాన్ని సైతం పక్కనపెట్టి 24/7 ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారి యోగ క్షేమాలు, వారికి కావలసిన మౌలిక సదుపాయాలను అందిస్తూ ఏ ఆపద వచ్చినా తామున్నామని భరోసా కల్పించారు ఈ నలుగురు మహిళ అధికారులు. వారి సలహాలు,సూచనలు పాటించి ముంపు ప్రాంతాల్లో పునరావస కేంద్రాలకు తరలివెళ్లి ప్రజలు కూడా అధికారులకు సహకరించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రతిరోజు అన్ని మండలాలను పర్యటించి అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడంలో సఫలీకృతం అయ్యారు. భద్రాచలం వద్ద గోదావరి జూలై 26వ తేదీ నుంచి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయిన వెంటనే, అధికారులు ఆగమేఘాల మీద ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించారు. జూలై 27 అర్ధరాత్రి 1 గంటకు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన వెంటనే జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రతి మండలంలో పర్యటిస్తూ అధికారులకు, ప్రజలకు తగు సూచనలు చేసి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జూలై 29 రాత్రి 10 గంటల సమయంలో గోదావరి వరద భద్రాచలం వద్ద 56 అడుగులకు చేరుకుంటున్న సమయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా మళ్లీ ప్రతి మండలం పర్యటిస్తూ అధికారులను,ప్రజలను అప్రమత్తం చేస్తూ వచ్చారు. భద్రాచలం మండలం స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి సైతం ప్రతిరోజు అర్ధరాత్రి 2 గంటల సమయంలో ముంపు కాలనీలో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూనే వారిని పునరావాస కాలనీకు తరలించారు. ఆర్డీవో రత్న కళ్యాణి మిగతా అధికారులు మనోటిరింగ్ చేస్తూ ఉన్నారు. డిఎంహెచ్వో శిరీష వర్షాలకు వరదలకు ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా తన సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు,సలహాలు ఇస్తూ ప్రజల అనారోగ్యం కాకుండా చర్యలు తీసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండటం హర్షించదగ్గ పరిణామం. ఈ నలుగురు మహిళ అధికారులు ఇలాంటి విపత్కర పరిస్థితిలో రాత్రి, పగలు అనకుండా పని చేసి వరద బాధితులు, ప్రజలు, ఉన్నతాధికారులు ,రాజకీయ నాయకులు, నుంచి ప్రశంసలు అందుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్
- దేవేందర్



కురవి, ఆగస్టు 01 (మనం న్యూస్): కురవి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పిడిఎ స్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మండలంలోని చాలా ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిధిలావస్థకు చేరాయన్నారు. అలాగే చాలా పాఠశాలలలో విద్యార్థులకు మూత్రశాలలు లేవన్నారు. మండలంలో మన ఊరు - మన బడి కార్యక్రమం అన్ని పాఠశాల వర్తింపజేయాలి అన్నారు. అలాగే మండలంలోని చాలా పాఠశాలలో ఖాళిగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా విద్యార్థల మెస్, కాస్మోటి క్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని సీఎం దృష్టికి తీసుకెళ్తా

- అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు



దమ్మపేట, ఆగస్టు 1 (మనం న్యూస్) : అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఎంఎల్ఏను మంగళవారం కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రానున్న అసంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం కెసిఆర్ను కలిసి ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రమోట్ చేసే అంశాన్ని తప్పక తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, ఏఐటీయూసీ. నాయకులు తంగెళ్ళమూడి శివకృష్ణ. సుంకుపాక ధర్మ. అసోసియేషన్ నాయకులు విజయ, భారతి, రమాదేవి, అరుణ, శ్రీలత, సునీత, మాదవి, గోపమ్మ, పద్మ, సావిత్రి, నూర్జాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌కు హార్టికల్చర్ డిగ్రీ కళాశాల

- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మహబూబాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి హార్టికల్చర్ డిగ్రీ కళాశాల మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ సెంటర్ వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ. మహబూ బాద్ జిల్లా హార్టికల్చర్ డిగ్రీ కళాశాల హామీ నెరవేర్చినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మహబూబాద్ శివారు మల్యాల గ్రామంలో కేవికే విజ్ఞాన కేంద్రానికి అనుసంధా నంగా హార్టికల్చర్ డిగ్రీ కళాశాల మంజూరు చేయడం మానుకోట ప్రజలకు ఒక వరం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ , జడ్పీటిసి ప్రియాంక, మార్నేని వెంకన్న , గద్దె రవి, యాళ్ల మురళీ ధర్ రెడ్డి, గోగుల రాజు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధరణితో రైతుల భూ సమస్యలకు పరిష్కారం

- కలెక్టర్ విపి గౌతమ్ విశేష కృషి



ఖమ్మం, ఆగస్టు 01 (ఖమ్మం బ్యూరో) : ప్రభుత్వంలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, భూమి రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారితనం, సురక్షితమైన, ప్రజలకు ఇబ్బంది లేని సేవలు అందించడానికి ధరణి పోర్టల్ రాష్ట్రంలో ప్రవేశపెట్టినారు. ధరణి పోర్టల్ లో ఖమ్మం జిల్లాలో భూ సంబంధిత విషయాల ప్రక్రియలో వేగవంతం, రైతుల భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుంది. ధరణితో ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగావున్న భూ సమస్యలు పరిష్కరించబడుచున్నాయి. భూ రికార్డుల్లో పేర్లు నమోదు కాక, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ ఫలాలు అందనటువంటి వారికి ధరణి పోర్టల్ రాకతో సమస్య పరిష్కారమై, ప్రభుత్వ ఫలాలు వారికి దక్కుతున్నాయి. ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో 1974 సంవత్సరములో (130) సభ్యులతో హరిజన /లంబాడ ఫామింగ్ కో ఆపరేటివ్ సొసైటి ఏర్పాటు చేసియున్నారు. సొసైటీ సభ్యులు సమిష్టి వ్యవసాయం చేసుకొనుటకు గాను 150 ఎకరాలు అసైన్మెంట్ పట్టాను అప్పటి మధిర తహశీల్దారు ఇచ్చియున్నారు. కమిటి అట్టి భూమిని సభ్యులు 0.20 గుంటల చొప్పున పంచుకొని వ్యవసాయం చేస్తున్నారు. లబ్ధిదారుల పేర్లు రెవెన్యూ రికార్డుల యందు నమోదు కాకపోవడం చేత ప్రభుత్వం నుండి వచ్చే రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ తదితర ఫలాలు లబ్ధిపొందలేకపోయారు. ఇట్టి విషయము జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సమస్యను బల్క్ ఇష్యూగా గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. 56 ఎకరాలకు గాను (123) మంది సొసైటీ సభ్యులకు అసైన్మెంట్ పట్టాలను మంజూరు చేయడం జరిగినది. లబ్ధిదారులకు ఈ-పాస్పుస్తకాలు వచ్చాయి. 50 సంవత్సరాల నుండి పెండింగ్ వున్న సమస్యకు ధరణి పోర్టల్తో పరిష్కారం లభించింది. రైతులు ఈ ధరణి ద్వారానే తమకు పట్టాలు వచ్చినట్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, జమలాపురం గ్రామ రైతుల బల్క్ ఇష్యూను పరిష్కరించి, రైతులకు భూమిహక్కు పత్రాలను తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జూన్ 10న సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి అందజేశారు. ధరణి పోర్టల్తో భూ సమస్యకు మార్గం సుగుమమయి, రైతులు రైతుబంధు, రైతుభీమా, సబ్సిడీ రుణాలు, పంట రుణాలు తదితర ప్రయోజనాలకు అర్హులు కావడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, రైతులు, గ్రామ పంచాయతీ తరపున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## దశాబ్దాల కల సాకారం చేసిన మంత్రి పువ్వాడ

- రూ.150 కోట్లతో మున్నేరుపై ఆర్‌సిసి వాల్ నిర్మాణం
- క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో హర్షాతిరేకాలు
- సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ చిత్రపటాలకు పాలాభిషేకం



ఖమ్మం, ఆగస్టు 01 (మనం బ్యూరో) : ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంత ప్రజల కలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేస్తున్న సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ చిత్రపటాలకు సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కూరకుల నాగభూషణం, పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఆర్జేసి కృష్ణ, మంత్రి పీఏ చిరుమామిళ్ల రవికిరణ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక పార్టీలు ఏళ్ల తరబడి ఆయా ప్రాంత ప్రజలను కేవలం తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే వినియోగించుకున్నారని, నేడు ఖమ్మం ఎమ్మెల్యే, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి ఫలితంగా బాధితుల చిరకాల కోరిక నెరవేరనుందని తెలిపారు. ఆర్‌సిసి కాంక్రీట్ వాల్ నిర్మించడం ద్వారా అందరికీ మేలు జరుగుతుందని సంకల్పించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కేబినెట్ లో ప్రతిపాదించగా సీఎం కేసీఆర్ నాయకత్వం లో కేబినెట్ ఆమోదం తెలిపిందని స్పష్టం చేశారు. మున్నేరుకు రెండు వైపులా ఆర్‌సిసి కాంక్రీట్ వాల్ నిర్మాణతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు. కరకట్ట నిర్మాణ చేపడితే చాలా మంది ఇళ్లు కోల్పోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్‌కి స్థానిక పరిస్థితులను నివేదించిన దరిమిలా మంత్రి ఆలోచనతో సంతృప్తి చెందిన సిఎం తక్షణమే రూ.150 కోట్లు మంజూరు చేయడం పట్ల యావత్ ఖమ్మం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు మున్నేరు బాధితులు పెద్ద ఎత్తున పండగ చేసుకున్నారు. తమ కష్టలు తొలగించాలని మొన్న మంత్రి పువ్వాడ కు విజ్ఞప్తి చేసిన బాధితులు రెండు రోజులు గడవక ముందే ఈ సమస్యకు పరిష్కారం చూపడం పట్ల తమపై మంత్రి పువ్వాడకు ఎంత ప్రేమ ఉందో స్పష్టత వచ్చేసింది. అందుకు కృతజ్ఞతగా బిఆర్ఎస్ నగర పార్టీ అధ్వర్యంలో మున్నేరు నది ఒడ్డున గల బతుకమ్మ ఘాట్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులకు నిరసనగా శాంతి ర్యాలీ




కల్లూరు టౌన్, ఆగస్టు 01 (మనం న్యూస్): నిత్యం క్రైస్తవుల పై జరుగుతున్న దౌర్జన్యాలు, అకృత్యాలను ఖండిస్తూ కల్లూరులో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ సుదర్శనం మాట్లాడుతూ నిద్రపోతున్న క్రైస్తవ సింహాలను లేపొద్దని అన్నారు. మంగళవారం కల్లూరు పట్టణ కేంద్రంలో మండల ఐక్య క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కొత్త బస్టాండ్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిసిసి రాష్ట్ర అధ్యక్షులు యండి.సుదర్శనం మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టి శాంతి నెలకొల్పి మత సామరస్యతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.చర్చిలు కూలగొట్టడం మహిళలపై అత్యాచారాలు హత్యలు చేసిన దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఏ విధమైన దాడులు మరల పునరావతం కాకుండా పటిష్టమైన చట్టాలు ఏర్పాటు చేసి క్రైస్తవులను,ప్రజలను ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులు తమ మద్దతును తెలియజేస్తూ మణిపూర్లో జరుగుతున్న హింసపై వారికి న్యాయం జరిగే వరకూ మా సహకారాలు ఉంటాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐసిసి ఎన్సిటిసీసీ నాయకులు, దైవజనులు టి.నిర్మల్ కుమార్, టి.సంజీవరావు, గుర్రాల సత్యానందం, టి. ఎబినేజర్, జాన్ పరంజ్యోతి,దయాకర్, క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముంపు బాధితుల సహాయక చర్యలు వేగవంతం

- పారిశుధ్య పనులు తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం అర్బన్, ఆగస్టు 01 (మనం న్యూస్) : ముంపు బాధితుల సహాయక చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ నగరంలోని ధాంసలాపురం కాలనీలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వరద స్థాయి ఏ మేరకు వచ్చింది, ఎన్ని ఇండ్లు ముంపుకు గురయ్యాయి, ఎంత మంది పునరావాస కేంద్రాలకు వెళ్లారు అడిగి తెలుసుకున్నారు. మున్నేరు ఉధృతికి ధాంసలాపురంలో ఇంత వరద ఎలా వచ్చిందని అడగగా, ధాంసలాపురం చెరువు పొంగి పొర్లడంతో, దానికి మున్నేరు తోడైనట్లు అధికారులు తెలిపారు. కాలనీలో పారిశుధ్య పనులు చురుగ్గా జరిగాయని ఆయన తెలిపారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని, నీరు నిల్వవున్న చోట దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని ఆయన అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ముంపుకు గురయిన ఇండ్ల వివరాలతో నివేదిక ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ఆయన అన్నారు. ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, మునిసిపల్ కార్పొరేషన్ ఉప కమీషనర్ మల్లీశ్వరి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వరద బాధితుల్ని గాలికి వదిలి..

- మహారాష్ట్రకు సిఎం కెసిఆర్
- మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి
- గోదావరికి ఇరుపక్కలా రాష్ట్రంలో ఒక్కటంటే ఒక్క ఇల్లు ఇవ్వలే
- వెయ్యి కోట్ల హామీ గోదారిలో కలిపేసిన కెసిఆర్
- హామీలివ్వడం, మర్చిపోవడం కెసిఆర్ లక్షణం



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 1 (మనం ప్రతినిధి) : రాష్ట్రంలో వరద బాధితుల్ని గాలికి వదిలి తెలంగాణ సిఎం కెసిఆర్ మహారాష్ట్రను ఉద్ధరించడానికి వెళ్ళడాన్ని ఏమనాలని మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఎం కెసిఆర్ ను ఘాటుగా విమర్శించారు. మంగళవారం కొత్తగూడెంలో వివిధ పార్టీల నుండి పొంగులేటి సమక్షంలో వందలాది మంది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీగా చేరిన సందర్భంగా పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వరదల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, గోదావరి వరదల కారణంగా ముఖ్యంగా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలు గత వరదల్లో సర్వం కోల్పోయిన తరుణంలో అందరికీ పక్కా ఇళ్ళు నిర్మించి,కొత్త కాలనీలు ఏర్పాటు చేస్తామని, వెయ్యి కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించి, ఇప్పటివరకు కనీసం ఒక్క పైసా కూడా ఇవ్వకుండా, ఒక్కటంటే ఒక్క ఇల్లు కట్టించకుండా, కెసిఆర్ ప్రజలను మోసం చేశారని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. గోదావరి వరదల వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కలిగినటువంటి కష్టాలే, తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా సీఎంలు మారారు తప్ప కష్టాలు తీర్చే నాధుడే లేడని పొగలేటి విమర్శించారు. తెలంగాణ బిడ్డ సీఎం అయితే తమకు ఇది ఏదో మేలు జరుగుతుందని ఊహించుకున్న తెలంగాణ బిడ్డలకు, ఆంధ్ర పాలకుల కంటే తెలంగాణ సీఎం కేసీఆర్ నరకం చూపిస్తున్నారని విమర్శించారు. సిఎం కెసిఆర్ తో పాటు, ఆ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు అందరూ ప్రజలకు రకరకాల భ్రమలు కల్పించి పథకాలను 'లాంచింగ్' చేయడమే తప్ప పూర్తి చేసిన దాఖలాలు లేవని పొంగులేటి ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఖమ్మం పాలేరు నియోజకవర్గాలకు సంబంధించి మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాళ్ళు కడతామని అందు కోసం 150 కోట్లు కేటాయింపులు చేయాలని మంత్రివర్గంలో తీర్మానించారు. గతంలో భద్రాద్రి కి వంద కోట్లు, భద్రాచలం ప్రాంతంలో గోదావరి వరదల వల్ల కలుగుతున్న నష్టానికి గాను 1000 కోట్లు ప్యాకేజీ ప్రకటించి ఇప్పటికీ ఒక్క రూపాయి ఇవ్వకుండా, ప్రజలను మభ్యపెడుతున్న తీరుగానే ఖమ్మం మున్నేరు రిటైనింగ్ వాల్ ప్రకటన కూడా ఉందని ప్రజలు నవ్వుకుంటున్నారని పొంగులేటి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఇదే క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తిస్తుందని ప్రకటించడం పట్ల సంతోషిస్తున్నాం కానీ, ఎన్నికలు దగ్గర పడిన సమయంలోనే ఆర్టీసీ ఉద్యోగులు సీఎం కి గుర్తుకొచ్చారా అంటూ ప్రశ్నించారు. ఇదే ఆర్టీసీ ఉద్యోగులు రెండేళ్ల క్రితం తమ హక్కుల కోసం ఎలాంటి ఉద్యమాలు చేపట్టారో? వారి పట్ల సీఎం కేసీఆర్ ఎంతటి కఠినమైన వైఖరి అవలంబించారో, ఇప్పటికీ సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్నాయని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో వరదల కారణంగా ఎంతో మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయి, వేలాది మంది ప్రజలు నిరాశ్రయులై ఎన్నో ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్ర ప్రజానీకాన్ని గాలికి వదిలిపెట్టి, మహారాష్ట్ర వెళ్లి అక్కడ వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న నాయకులను, అభ్యర్థులను, ప్రలోభపెట్టి తాను పెట్టిన జాతీయ పార్టీలోకి వేస్తే, తాను అక్రమంగా సంపాదించుకున్న డబ్బుతో వారిని ప్రజాప్రతినిధులుగా తయారు చేస్తానని నమ్మబల్కుతున్నారని, పొంగులేటి విమర్శించారు. గతంలో తాను అన్న విధంగా ఏ ఒక్క బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అసెంబ్లీ గేటు తాకనివ్వనని అన్న మాటకు కట్టుబడి ఉన్నా నని, కానీ అది తన మాట కాదని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరి మాట అదేననివారందరి గొంతుకగా తాను చెప్పానని పొంగులేటి తెలిపా రు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న మూడు జనరల్ నియోజకవర్గాలలో తనను ఎక్కడ నుండి పోటీ చేయమని ఆదే శిస్తే అక్కడినుండి పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పొంగులేటి మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

### కొత్తగూడెంలో భారీ ర్యాలీ.....

పొంగులేటి సమక్షంలో కొత్తగూడెంలో భారీ చేరికలు ఉన్న నేపథ్యంలో మంగళవారం పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు కొత్తగూడెం పాత బస్ డిపో దగ్గర నుండి, వేలాది మోటార్ సైకిళ్ళు, ఆటోలు, కార్లలో విద్యానగర్ కాలనీలో పొంగులేటి నూతనంగా ఏర్పాటు చేసిన, తన క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమం ఆలస్యమైనప్పటికీ కార్యకర్తలు విసుగు చెందకుండా ర్యాలీ నిర్వహించటం విశేషం.

### భారీ చేరికలు....

మాజీ ఎంపిగా సుపరిచితులైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీఎం కేసీఆర్‌తో విభేదించి, కాంగ్రెస్ పార్టీలో చేరి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో ఛైర్మన్ ఎన్నికల కమిటీ సభ్యునిగా నియమితులైన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకునిగా తొలిసారి కొత్తగూడెంలో భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీతో సహా వివిధ పార్టీల్లో కొనసాగుతున్న కార్యకర్తలు, కొందరు ప్రజాప్రతినిధులు, వందలాదిమంది కొత్తగూడెం క్లబ్లో పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొంగులేటి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, టిపిసిసి కార్యదర్శి ఎడవల్లి కృష్ణ, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మార్కెట్ మాజీ చైర్మన్ బుర్ర రాజశేఖర్, వైరా నియోజకవర్గ పొంగులేటి ప్రతిపాదిత అభ్యర్థిని భానోత్ విజయాబాయి, అశ్వరావుపేట నియోజకవర్గం పొంగులేటి ప్రతిపాదిత అభ్యర్థి జారే ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు, ఊగంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేందర్ త్రివేది, లింగం పిచ్చి రెడ్డి, చింతలపూడి శేఖర్, లక్కినేని సాయి భారీ సంఖ్యలో పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్

- వైరా ఎమ్మెల్యే రాములు నాయక్
- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ




ఏన్కూరు, ఆగస్టు 1(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా సీఎం కేసీఆర్ ప్రతి ఆడపడుచుకూ ఆర్థిక సహాయం చేస్తున్నారని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావూడ్యా రాములు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ ఎండి ముజాహిద్ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలానికి చెందిన సుమారు రూ.22 లక్షల రూపాయల విలువైన 22 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహ సమయంలో ఎటువంటి ఆర్థిక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వారికి మేనమామగా మారి ఆర్థిక సహాయం అందించేందుకు బృహత్తరమైన పథకాన్ని రూపొందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పేదింటి ఆడబిడ్డలో విష యం కేసీఆర్ ఎప్పుడు అండగా నిలుస్తారన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలతో పేదింటిలో వెలుగులు నింపారన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం రూపొందించింది అన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే ఆదర్శమని కొనియాడారు. ప్రజల దీవెన ఎల్లప్పుడూ కేసీఆర్ మీద ఉండాలని, రాబోయే ఎన్నికల్లో మరోసారి తెలంగాణ ప్రభుత్వమే వస్తుందని, దాని కొరకు మనందరం బిఆర్ఎస్ సైనికులై యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతుబంధు సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యాలాలు, ఎంపిటిసి చీరాల కృష్ణవేణి, గార్లఒడ్డు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూక్య చందులాల్, సాయిన్ని నాగయ్య, బాలాజీ, వీరన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఆర్ఐ రాజశేఖర్, రెవెన్యూ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన 30 కుటుంబాలు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మండలానికి రాగా స్థానిక క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 30 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. పలువురు నాయకులను ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- మాజీ ఎంపీ పొంగులేటి
- జీపీ కార్మికుల సమ్మెకు సంఘీభావం



ఏన్కూరు, ఆగస్ట్ 01, (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించాలంటూ గత 27 రోజులుగా రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంఘీభావం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 27 రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారిని పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానం సరికాదని, వారికి రూ.19 వేలకు తగ్గకుండా కనీస వేతనం ఇవ్వాలన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరిస్తే సరేసరి లేని పక్షంలో రెండు నెలల్లో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికుల డిమాండ్లను నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, దానికి తన పూర్తి మద్దతు ఉంటుందని, వారికి అండగా తాను నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ విజయభాయి, మువ్వా విజయబాబు, మండల నాయకులు గిద్దగిరి సత్యనారాయణ, నల్లమల శివకుమార్, ఉప్పర్ల ఆనంద్ ప్రసాద్, ప్రభావతి రెడ్డి, ఇండ్ల కృష్ణయ్య, గుగులోతు బాలు, సాయి రోహిత్, తంబళ్ల జానయ్య, కొంటూ సాంబయ్య, పల్లబోయిన కృష్ణ, గ్రామ పంచాయతీ కార్మికులు ఏర్పుల రాములు, తిరపయ్య, బిక్షమయ్య, గోపయ్య, కొరకొప్పుల కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం, మంత్రి చిత్రపటానికి ఆర్టీసీ ఉద్యోగుల క్షీరాభిషేకం

- ముఖ్య అతిధిగా పాల్గొన్న సత్తుపల్లి ఎంఎల్‌ఏ సండ్ర



సత్తుపల్లి టౌన్, ఆగస్టు 01 (మనం న్యూస్): ప్రభుత్వంలోకి ఆర్‌టిసిని విలీనం చేసినందుకు హర్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ సత్తుపల్లి డిపో ఆర్టీసీ ఉద్యోగులు సీఎం కెసిఆర్, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య హాజరయ్యారు. ఆర్టీసీ ఉద్యోగులు తమ చిరకాల కోరికను తీర్చిన సీఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటామని తెలిపారు. గతంలో రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కెసిఆర్ కీ ఆర్టీసీ ఉద్యోగుల కష్టాల పట్ల అవగాహన ఉండబట్టే ఈ నిర్ణయం తీసుకున్నారు అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పొగడ్తలతో ముంచెత్తారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యని డిపో ఉద్యోగులు శాలువాతో సత్కరించారు.

## పంచాయతీ కార్మికులకు మద్దతుగా కాంగ్రెస్ వంటావార్పు

అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 01 (మనం న్యూస్) : అశ్వారావుపేట మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మండల కమిటీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వంటవార్పు కార్యక్రమంలో టిపిసిసి సభ్యురాలు. వగ్గేల పూజతో పాటు పలువురు నాయకులు కార్మికులకు భోజనాలు వడ్డించారు. అనంతరం వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట. మండల సీనియర్ నాయకులు మొగలపు చెన్నకేశవరావు, ఎంపీటీసీ వేముల భారతి, ఎంపీటీసీ సత్యవరపు తిరుమల, ఎంపీటీసీ వగ్గేల అనసూయ, ఎంపీటీసీ మిండ హరిబాబు, మండల ప్రచారకార్యదర్శి జల్లిపల్లి దేవరాజు, యువజన నాయకులు వేముల ప్రతాప్, యువజన కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ బషీర్, ఎస్సీ సెల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మందపాటి నాగలక్ష్మి,,వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాటు చేయాలి

- నెల్లికొండ మార్కెట్ యార్డు పరిశీలన
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశం



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ముందస్తు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఈవిఎంల డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ పాయింట్, ఈవిఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ముం దస్తు ఏర్పాట్ల కోసం జిల్లా కేంద్రంలోని నెల్లికొండ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ మూడు నియోజకవర్గాలకు సంబంధించిన 792 పోలింగ్ కేంద్రాలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, ఈవిఎంల రిసీవింగ్, భద్రత తదితర అంశాలను, ఈవిఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబం ధించిన భవనాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను తదితర అంశాల ముందస్తుపై అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం మార్కెట్ యార్డులో ఉన్న గన్నీ బ్యాగులు, మార్కెటింగ్ శాఖ పరికరాలు, వరి ధాన్యాన్ని జిల్లాలోని ఇతర మార్కెట్ యార్డు గోదాములకు తరలించాలని జిల్లా మార్కెట్ అధికారిని బాలమణికి కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, ఆర్డీఓ వెంకటరెడ్డి, ఇన్‌ఛార్జీ సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్, డీఎం సివిల్ సప్లై బాలరాజ్, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, ఎన్నికల డిటీలు సుదర్శన్ రెడ్డి, కిరణ్ తదితరులు ఉన్నారు.

## నాగర్ కర్నూల్ ఆర్డీఓగా వెంకట్ రెడ్డి



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్‌లో పని చేస్తున్న కుంచాల వెంకట్ రెడ్డి పదోన్నతిపై నాగర్ కర్నూల్ ఆర్డీఓగా బదిలీపై వచ్చారు. ముందుగా ఆయన కలెక్టర్ ఉదయ్ కుమార్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈయనకు కార్యాలయ ఏఓ ముజఫర్ అలీతోపాటు ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## జవహార్ నవోదయకు ఆన్‌లైన్ దరఖాస్తులు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : నాగర్ కర్నూల్ జిల్లాలోని వట్టెం జవహార్ నవోదయ విద్యాలయంలో 6వ. తరగతి ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 5వ. తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో 6వ. తరగతి వట్టెం జవహార్ నవోదయలో ప్రవేశం కోసం విద్యార్థులకు 2024 జనవరి 20వ. తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు ఈ నెల 10 చివరి తేదీ అని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ పోర్టల్ ఎన్‌విఎస్ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయ.జీఓవి.ఇన్‌లో లాగిన్ అయి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఓటింగ్ యంత్రాల పని తీరుపై ప్రచారం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పని తీరుపై జిల్లాలో అధికారులు మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఈవిఎంలపై ప్రతి గ్రామం, వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెండు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి అందులో ఈవిఎంలు అమర్చి ప్రజల వద్దకే వెళ్లి ఓటు ఏవిధంగా వేయాలని, ఈవిఎం పని తీరు, అనుమానాలను నివృత్తి చేస్తున్నారు. మొబాయిల్ వాహనం వెంట తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఉండి తమ ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ ఓటు వేయిస్తున్నారు. ప్రత్యేక మొబాయిల్ వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐడిఓసిలో రూ. నెం. 10లో ఒక అవగాహన కేంద్రంను ఏర్పాటు చేశారు. ప్రజావాణికి, ఇతర జిల్లా కార్యాలయాలకు వస్తున్న ఫిర్యాదు దారులు, ప్రజలు ఐడిఓసిలో ఏర్పాటు చేసిన అవగామన కేంద్రంలో ఈవిఎం ద్వారా ప్రయోగ నమూనా ఓటు వేసి తన ఓటు తాను వేసిన గుర్తుకే పడుతుందని నిర్ధారణ చేసుకుంటున్నారు. ఈవిఎంల పని తీరుపై మొబాయిల్ వాహనాల ద్వారా అవగాహన కల్పించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో సమూల మార్పులు
- సోషల్ మీడియాదే అగ్ర స్థానం
- ఉత్తరాలు, ల్యాండ్ ఫోన్లకు కాలం చెల్లింది
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి





వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్): సమాచార పంపిణీలో సోషల్ మీడియాదే కీలకమని, ఉత్తరాలు, ల్యాండ్ లైన్ ఫోన్లకు కాలం చెల్లిందని, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో సమూల మార్పులు వచ్చాయని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోసువాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిల ప్రజాప్రతినిధులు, అన్నీ స్థాయిల పార్టీ బాధ్యులకు సోషల్ మీడియా శిక్షణా శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ఒకప్పుడు గోడరాతలు, బట్ట బ్యానర్లు, ఒక చిన్న జీపులదే గొప్ప ప్రచారం అన్నారు. నేడు ఆధునిక యుగంలో సంపూర్ణంగా పరిస్థితి మారిపోయిందన్నారు. దానిని నేర్చుకునొ ఆచరించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. జీవితం నేర్పిన పాఠాల నుండి ప్రజలు ఎంతో నేర్చుకుంటూ అన్ని విషయాలను తెలుసుకుంటున్నారని అన్నారు. ప్రజలకు ఏమీ తెలియదు అనుకుంటే మనకన్నా అమాయకులు ఎవ్వరూ ఉండరన్నారు. ఒకప్పటి రెండు, మూడు పత్రికల స్థానంలో వందల, వేల పత్రికలు వచ్చాయని, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో సమూల మార్పులు జరిగాయన్నారు. మారిన వార్తా ప్రపంచంలో సోషల్ మీడియాదే అగ్రస్థానమని, ఈ-పేపర్‌కు ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పెబ్బేరు రహదారిలో ముందు చూపుతో వే సైడ్ మార్కెట్ ఏర్పాటు చేశామని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 64 మినీ లిఫ్ట్‌ల ఏర్పాటు, వనపర్తికి జెఎన్‌టియు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, దేశంలోనే తొలి వ్యవసాయ డిగ్రీ కళాశాల వనపర్తిలో నెలకొల్పినట్లు తెలిపారు. క్షయ వ్యాధి గ్రస్తులకు బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నామని, కేంద్ర మంత్రి సుక్ మాండవీయ ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో అభినందించారని గుర్తు చేశారు. సిఎం కేసీఆర్ సహకారంతో మొదట 5 చెక్ డ్యాంలు తెచ్చి 55 రోజుల్లో నిర్మించామని, త్వరగా నిర్మించినందుకు సిఎం కేసిఆర్ మరో 11 చెక్ డ్యాంలు మంజూరు చేశారని తెలిపారు. మంత్రిగా ఉండి రాష్ట్రంలో అత్యధిక పల్లె నిద్రలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో దివంగత గాయకుడు, కవి సాయి చంద్ సేవలు గొప్పవన్నారు. తెలంగాణ ప్రకటన వచ్చిన వెంటనే వనపర్తిలో కళాకారులకు 'పాటకు సత్కారం' పేరుతో 200 మందిని సన్మానించినట్లు మంత్రి చెప్పారు. 2014 ఎన్నికల్లో ఓడిపోయినా.. వనపర్తి అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. 2018లో నా పనిని గమనించిన ప్రజలు జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా శిక్షణా తరగతుల చైర్మన్ పురుషోత్తం రెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, సోషల్ మీడియా శిక్షకులు సత్యప్రసాద్ పెద్దపల్లి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై బీఆర్‌ఎస్ వర్సెస్ కాంగ్రెస్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం జోరందుకుంది. అభివృద్ధిపై ఇరు పార్టీల నాయకులు సవాల్‌కు ప్రతి సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఏఐసిసి క్రమ శిక్షణ కమిటీ అధ్యక్షులు చిన్నారెడ్డిన జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేతనైతే వనపపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధితోపాటు అవినీతిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులకు రంగులేసి తామేదో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే కల్వకుర్తి ఎత్తిపోతల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుత నాయకులు కాల్వకు గండికొట్టి చెరువులను నింపినంత మాత్రాన అభివృద్ధి అవుతుందాని అని ప్రశ్నించారు. నియోజకవర్గం పరిధిలో ఉన్న గుట్టలను, చెరువులను తవ్వుతూ మట్టి దందా, ఇసుక దందాలు, భూ కబ్జాలకు తె రలేపారన్నారు. 30ఏళ్ల కాలంలో ఎక్కడ అవినీతి, ఆరోపణలు చేయని మాపై నిత్యం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులు మాట్లాడి సరి కాదన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్నీ పార్టీలకి మారతూ స్వార్థపూరిత రాజకీయాలు చేసే నాయకులకు త్వరలోనే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వనపర్తి, అలంపూర్, పాన్‌గల్, పెద్దమందడితోపాటు పలు ప్రాంతాల్లో భూ కబ్జాలు చేస్తూ ఆస్తులు కూడగట్టుకోవడం రాజకీయం కాదని హితబోధ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు గాకముందు, 2014 తర్వాత, అంతకు ముందు వారికున్న ఆస్తులకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యతగల నాయకులతో పాటు కార్యకర్తలు సైతం విపరీతమైన అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారని విమర్శించారు. అసైన్మెంట్ భూములను, దేవుని మాణ్యాలను సైతం ఆక్రమణలకు పాల్పడుతున్నారని విమర్శించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మైనార్టీ రాష్ట్ర నాయకులు కమ్మర్ మియా, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, మాజీ ఉప సర్పంచు చీర్ల జనార్ధన్, కౌన్సిలర్లు సుమిత్ర యాదవ్, జయసుధ మధు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ మియా, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి.వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి, మన్నెంకొండ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సర్పంచు వెంకట్ నారాయణ పాండురావు, పెద్దమందడి మండల అధ్యక్షోఉలు పెంటన్న, వీపనగండ్ల మండల అధ్యక్షులు వీరన్న, పాన్‌గల్ మండల అధ్యక్షులు మధు సూదన్ రెడ్డి, మెంటపల్లి రాములు, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రవీన్ కుమార్ రెడ్డి, కురుమయ్య, గోవర్ధన్ రెడ్డి, రవి సాగర్, గంగాధర్, నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీయాలి



- ఆరోగ్య సమాజానికి వైద్యశాఖలు మూలాధారం
- క్షేత్ర స్థాయిలో ఎంఇఓలతో సమావేశాలు నిర్వహించాలి
- ప్రతి నెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలి
- జిల్లా జెడ్పీ చైర్మన్ ఆర్ లోక్‌నాథ్ రెడ్డి ఆదేశం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని, శక్తి సామర్థ్యాలను వెలికి తీసేలా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని జిల్లా జెడ్పీ చైర్మన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి సూచించారు. జెడ్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 4వ. స్థాయి సంఘ సమావేశానికి జెడ్పీ చైర్మన్ అధ్యక్షత వహించారు. విద్య, వైద్యంపై జిల్లా అధికారుల నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని, విద్యా శాఖలో అలసత్వం పనికి రాదని సూ చించారు. క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయిలో ఎంఇఓలతో సమావేశాలు నిర్వహిస్తూ తగిన సూచనలు జారీ చేయాలని జిల్లా అధికారిని ఆదేశించారు. ప్రతి నెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని, విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధ్యతలపై అవగాహన కల్పించాలని చెప్పారు. వసతి గృహాలు, పాఠశాలలు, గురుకులాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇందుకు పంచాయతీ కార్యదర్శుల సహకారం తీసుకోవాలన్నారు. వంటలు వండేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అమరచింతలో జరిగిన సంఘటనలు పునరావృతం గాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతలు తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, యువత బాధ్యతలను పెంచేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు తప్పని సరిగా నిర్వహించాలని, ప్రతి విద్యార్థి ఏదో ఒక ఆట ఆడేందుకు ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. తెలంగాణలో విద్యకు, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు, వైద్యులు తమ బాధ్యతలను అంకిత భావంతో నెరవేర్చినప్పుడు ఉత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. అలాగే 3వ. స్థాయి సంఘ సమావేశం వైస్ చైర్మన్ వామన్ గౌడ్ అధ్యక్షతన వ్యవసాయ అనుబంధ శాఖలపై సమీక్షించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతులతో మమేకమై ఆధునిక వ్యవసాయ మెళకువులు, ప్రజలకు ఉపయోగడపే పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. సేంద్రీయ ఎరువుల వైపు ప్రోత్సహించాలన్నారు. మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను బట్టి పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని జెడ్పీ చైర్మన్ సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. సేంద్రీ ఎరువులపై అవగాహన కల్పించి పచ్చరొట్ట, మినుముల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆత్మకూర్ జెడ్పీటిసి ఆర్. శివరంజని, జెడ్పీ డిప్యూటీ సిఇఓ రామ మహేశ్వర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి గోవింద రాజులు, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, జిల్లా మర్క్‌ఫెడ్ అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ రైస్ యుద్ధ ప్రాతిపదికన ఇవ్వాలి

- అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : ఎఫ్‌సిఐకు ఇవ్వాల్సిన సిఎంఆర్ రైస్‌ను యుద్ధ ప్రాతిపదికన ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు మిల్లర్లను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లాలోని రైస్ మిల్లర్లతో సిఎంఆర్ రైస్‌పై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో రైస్ మిల్ చొప్పున ఎఫ్‌సిఐకి ఇవ్వాల్సిన బియ్యంపై ఆయన సమీక్ష చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని, ఆలస్యం చేసినా, నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పందించిన మిల్లర్లు మాకు సరిపడ ధాన్యం గోదాములు లేవని, గోదాములు చూపించాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. అవసరమైన గోదాములు, స్థలము చూపిస్తామని, రాత్రి, పగలు మిల్లింగ్ ఆడించి బియ్యం త్వరగా ఎఫ్‌సిఐకి ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సివల్ సప్లై అధికారి కొండల్‌రావు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్‌లో భాగంగా ఆయన డిపిఓ నవీన్, ఇతర అధికారులతో కలిసి ఆత్మకూర్ మండలం పిన్నంచెర్ల గ్రామ పంచాయతీలో పర్యటించారు. పంచాయతీ కార్యదర్శి పనితనం, ప్రదర్శన సూచికలను పరిశీలించారు. హరిత హారం, సెగ్రిగేషన్ షెడ్, కార్యాలయ రికార్డులు, నర్సరీలు పరిశీలించారు..

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం పెద్దకుట్ర

- ఆస్తులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం
- ఆర్టీసీ ఆస్తులన్నీ ప్రజలవే వీటిని కాపాడేది కాంగ్రెస్సే
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఒక పెద్ద కుట్ర అని, ఆర్టీసీ ఆస్తులను స్వాధీనం చేసుకోడానికి టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఆర్టీసీ ఆస్తులన్నీ ప్రజల ఆస్తులని, వీటన్నింటిని కాపాడే బాధ్యత తమదే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల కోసం వెంపర్లాడుతున్న సిఎం కేసిఆర్ ప్రభుత్వాన్ని ఎంత త్వరగా దించితే ప్రజలు అంత మంచిదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చేయాలని కోరినప్పుడు సిఎం కేసిఆర్ వ్యక్తిగతంగా దుర్భాషలాడారని గుర్తు చేశారు. 2023-24లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని, ఆ భయంతోనే కేసిఆర్ విలీన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఆర్టీసీకి ఆస్తులు కూడ బెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఆర్టీసీ ఆస్తులను బిఆర్‌ఎస్ ప్రభుత్వం కొల్లగొట్టడానికి చూస్తే రోడ్లపైకి వస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ ఆస్తుల సంరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడం చేస్తుందన్నారు. 1978లో ఇందిరా గాంధీ అధికారంలోకి వచ్చిన సమయంలో ఇంటికో దీపం, ఊరికో బస్సు నినాదంతో ఊరూరికి బస్సు వేయించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు. భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తం చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేయకుండా, సమీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా ఉన్నందునే ఇంత పెద్ద నష్టం జరిగిందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వార్షిక మెయింటెనెన్స్‌కు నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో వరదలు ముంచెత్తాయన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగం శశిధర్ రెడ్డి, కోటయ్య, హ బీబ్ తదితరులు ఉన్నారు.

## అయ్యవారిపల్లి అభివృద్ధికి మేఘారెడ్డి సహాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 01 (మనం న్యూస్) : అయ్యవారిపల్లి గ్రామ అభివృద్ధికి గతంలో తూడి మేఘారెడ్డి ఇచ్చిన హామీ మేరకు ముస్లిం సహోదరుల ఈద్గా, స్మశాన వాటిక చుట్టూ ఫెన్సింగ్ కోసం రూ. 50వేలను మంగళవారం అడ్వాన్స్‌గా ఇచ్చి పనులు ప్రారంభించారు. మిగిలిన డబ్బులు పనులు నడిచే వివిధ దశల్లో అందచేస్తారని పెబ్బేరు మండల నాయకులు, మేఘా రెడ్డి ప్రధాన అనుచరులు వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొని అభివృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# న్యూజిలాండ్ జట్టుకు శుభవార్త..

## బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలెట్టిన కేన్ మామ



వన్డే వరల్డ్ కప్ ముందు న్యూజిలాండ్ జట్టుకు శుభవార్త. గాయం నుంచి కోలుకుంటున్న మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలెట్టాడు. నెట్స్‌లో సాధన చేస్తున్న వీడియోను అతను తన ఇన్స్టాగ్రామ్లో ఈరోజు పోస్ట్ చేశాడు. దానికి 'చాలా రోజుల తర్వాత నెట్స్లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడం సంతోషంగా ఉంది' అని క్యాప్షన్ రాశాడు. ఆ వీడియోలో విలియమ్సన్ ఏమాత్రం ఇబ్బంది పడకుండా అన్ని రకాల షాట్లు ప్రాక్టీస్ చేశాడు.

వన్డే వరల్డ్ కప్‌లో ఆడాలని ఉందని అతను ఇప్పటికే ఆశాభావం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అనుకున్నట్టుగానే వేగంగా కోలుకుంటున్న అతను బ్యాట్ పట్టడంతో న్యూజిలాండ్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. న్యూజిలాండ్ జట్టు గొప్ప కెప్టెన్లలో ఒకడైన కేన్ విలియమ్సన్ క్రికెట్‌కు దూరమైన ఐదు నెలలపైనే కావొస్తోంది. పదహారో సీజన్ ఐపీఎల్ ఆరంభ పోరులో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్లో విలియమ్సన్ గాయపడ్డాడు. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ కొట్టిన బంతని బౌండరీ వద్ద ఆపడానికి ప్రయత్నించి కింద పడిపోయాడు. కుడి మోకాలికి బలమైన గాయం కావడంతో నొప్పితో విలవిలలాడుతూ మైదానం వీడాడు. కుడి కాలు బెణికిందని స్కానింగ్ తీసిన వైద్యులు చెప్పడంతో ఈ స్టార్ ఆటగాడు షాక్ తిన్నాడు. దాంతో, అర్ధాంతరంగా స్వదేశానికి పయనమయ్యాడు. అక్కడ ఈమధ్యే దెబ్బతిన్న కుడి మోకాలికి సర్జరీ చేయించుకున్నాడు. ఈ ఏడాది వన్డే వరల్ కప్ అక్టోబర్ 5న భారత గడ్డపై మొదలవ్వనుంది. ఇప్పటికే ఈ మెగాటోర్నీకి 10 జట్లు పోటీలకు అర్హత సాధించాయి. వరల్ కప్ షెడ్యూల్ కూడా ఎప్పుడో వచ్చేసింది. షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి కివీస్ అభిమానులంతా విలియమ్సన్ త్వరగా కోలువాలని ప్రార్థించారు. ఎందుకంటే..? 2019 వరల్ కప్‌లో విలియమ్సన్ కివీసును ఫైనల్‌కు తీసుకెళ్లాడు. అయితే.. అనూహ్యంగా సూపర్ ఓవర్‌లో బ్యాక్యాప్స్ ఇంగ్లండ్ చేతిలో ఓటమిపాలైంది.దాంతో, ఈసారి ఎలాగైనా వరల్ కప్ ట్రోఫీని అందుకోవాలని న్యూజిలాండ్ పట్టుదలతో ఉంది. విలియమ్సన్ ఆలోపు ఫిట్‌నెస్ సాధిస్తే కివీస్‌కు కష్టాలు తొలగినట్టే. అనుభవజ్ఞుడైన ఈ స్టార్ ఆటగాడు ఆ జట్టు మిడిలార్డర్లో ఎంతో కీలకం కానున్నాడు. అతను గనుక జట్టులోకి వస్తే.. ఈసారి న్యూజిలాండ్ టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగనుంది.



## పదేళ్ల తర్వాత రీ - ఎంట్రీ ఇచ్చిన పేసర్..

### ఆ ఇద్దరూ ఔట్

వెస్టిండీస్ పర్యటనలో భారత జట్టు ప్రయోగాలను కొనసాగిస్తోంది. మూడు మ్యాచ్ల వన్డే సిరీస్లో యువ ఆటగాళ్లకే విరివిగా అవకాశాలిస్తోంది. భారత్, వెస్టిండీస్ మధ్య ట్రినిడాడ్ వేదికగా జరుగుతున్న నిర్ణయాత్మక మూడో వన్డేలోనూ మేనేజ్మెంట్ ప్రయోగాలు కొనసాగించింది. పేసర్ జైదేవ్ ఉనాద్కట్‌కు తుది జట్టులో చోటు కల్పించింది. టెస్టు సిరీస్లో మ్యాచ్ ఆడిన ఉనాద్కట్కు ఎట్టకేలకు చివరి వన్డేలో అవకాశం లభించింది. దాంతో, ఈ సౌరాష్ట్ర పేసర్ పదేళ్ల తర్వాత వన్డేల్లో ఆడుతున్నాడు. అతను 2013లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. తొలి వన్డేలో యంగ్ గన్సుకు బ్యాటింగ్‌లో ప్రమోషన్ ఇచ్చిన మేనేజ్మెంట్.. రెండో మ్యాచ్‌లో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి రెస్ట్ ఇచ్చింది.

# యూటర్న్ ప్రసక్తే లేదు..

## స్టోక్స్ మళ్లీ మెసేజ్ చేస్తే డిలీట్ చేస్తా: ఇంగ్లండ్ ఆల్‌రౌండర్

సొంతగడ్డపై అసమాన పోరాటంతో ఇంగ్లండ్ జట్టు యాషెస్ సిరీస్‌ను డ్రా చేసుకుంది. అయితే.. సీనియర్ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ యాషెస్ సిరీస్తో అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలకగా సీనియర్ స్పిన్నర్ మొయిన్ అలీ కూడా అతడి బాటనే అనుసరించాడు. టెస్టు క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ఈ ఆల్ రౌండర్ వెల్లడించాడు. సోమవారం ముగిసిన ఐదో టెస్టు అనంతరం అలీ తన నిర్ణయాన్ని మరోసారి వెల్లడించాడు. ఈసారి తన రిటైర్మెంట్ విషయంలో యూటర్న్ తీసుకునే ప్రసక్తే లేదని.. కెప్టెన్ బెన్ స్టోక్స్ నుంచి మళ్లీ మెసేజ్ వస్తే ఈ సారి కచ్చితంగా దాన్ని డిలీట్ చేస్తా అని పేర్కొన్నాడు. వాస్తవానికి చాన్నాళ్ల ముందే అలీ సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకున్నాడు.. అయితే.. కెప్టెన బెన్‌స్టోక్స్, కోచ్ బ్రెండన్ మెక్కల్లమ్ స్పెషల్ రిక్వెస్ట్ వల్ల తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. యాషెస్ సిరీస్ ఆరంభానికి ముందు ఇంగ్లండ్ స్పిన్నర్ జాక్ లీచ్ గాయపడ్డాడు. దాంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో కెప్టెన్, కోచ్.. అభ్యర్థన మేరకు మొయిన్ అలీ టెస్టు క్రికెట్లో రీ-ఎంట్రీ ఇచ్చాడు. తాజా సిరీస్లో 4 మ్యాచ్లాడిన అలీ 180 పరుగులతో రాణించడమే కాకుండా 9 వికెట్లు పడగొట్టాడు. ఆఖరి మ్యాచ్ అనంతరం మొయిన్ మాట్లాడుతూ.. 'విజయంతో సిరీస్ ముగించడం సంతోషంగా ఉంది. యాషెస్ ప్రారంభానికి ముందు తిరిగి టెస్టు క్రికెట్లోకి రావాల్సిందిగా స్టోక్స్ కోరాడు. ముందు తిరస్కరించా.. కానీ స్టోక్స్ నా మాట వినలేదు.




# భారీ ఆదాయంపై కన్నేసిన బీసీసీఐ..

## టైటిల్ స్పాన్సర్ రైట్స్ టెండర్లకు పిలుపు




భారత క్రికెట్ బోర్డు మరోసారి భారీ ఆదాయంపై కన్నేసింది. టైటిల్ స్పాన్సర్ రైట్స్‌కు బీసీసీఐ టెండర్లను ఆహ్వానిం చింది. ప్రముఖ కంపెనీల నుంచి దరఖా స్తులు కోరుతున్నట్టు ఓ ప్రకటనలో తెలిపిం ది. జీఎస్టీతో కలిపి రూ.లక్ష చెల్లించిన వాళ్లకు మాత్రమే  ఇన్విటేషన్ టు టెండర్ ఫామ్ ఓపెన్ అవుతుందని వెల్లడించింది. ఒకవేళ టెండర్ దక్కకుంటే కట్టిన డబ్బులు వాపసు ఇవ్వబోమని, ఈ టెండర్ దరఖాస్తు ఆగస్టు 21 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని నోటిఫికేషన్లో బీసీసీఐ స్పష్టం గా పేర్కొంది. ఆసక్తికల కంపెనీలు పేమెంట్ వివరాలను titlesponsor.ittbcci.tv మెయిల్‌కు చేయాలని సూచించింది. స్పాన్సర్‌షిప్ దక్కించుకున్న కంపెనీ ఇకనుంచి బీసీసీఐ అన్ని కార్యక్రమాలకు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించ నుంది. ఈమధ్యే భారత జట్టు జెర్సీ స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సంస్థకు కట్టబెట్టింది. అంతుకుమందు పదహారో సీజన్ ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిపుకు టాటా గ్రూప్‌కి కట్టబెట్టడం , తొలిసారి నిర్వహించిన మహిళల ప్రీమియర్ లీగ్ మీడియా హక్కులను వైకోమ్ సంస్థకు అమ్మడం ద్వారా బీసీసీఐకి కోట్లలో ఆదాయం వచ్చిన విషయం తెలిసిందే.


# జోడి మరోసారి స్క్రీన్‌పై మెరవనుందా ?



వెండితెరపై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన అభిమానులు ఉంటారు. అలాంటి ఒక జోడీనే ప్రభాస్-అనుష్కలది. ఇప్పటికే వీళ్లిద్దరూ కలిసి మూడు సినిమాల్లో కనిపించారు. ఇప్పుడు మరోసారి ఈ జంట స్క్రీన్‌పై మెరవనుందనే వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ వార్త వైరల్‌గా మారడంతో ప్రభాస్, అనుష్కల అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఖుష్ అవుతున్నారు.'బాహుబలి' చిత్రాలను నిర్మించి అందరి ప్రశంసలు పొందారు శోభూ యార్లగడ్డ. ఇప్పుడీ నిర్మాత మరోసారి ప్రభాస్, అనుష్కలతో ఓ భారీ బడ్జెట్ మూవీ ప్లాన్ చేస్తున్నారట. దీనికోసం ప్రభాస్‌తో చర్చలు కూడా జరిపారని ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రాలేదు కానీ, వార్త మాత్రం సోషల్ మీడియాలో తెగ షేర్ అవుతోంది. ఇప్పటికే వీళ్లిద్దరి కాంబోలో వచ్చిన 'బిల్లా', 'మిర్చి', 'బాహుబలి' సిరీస్ సినిమాలు సూపర్ హిట్‌గా నిలిచి కాసుల వర్షం కురిపించాయి. దీంతో వీరిద్దరూ కలిసి నటిస్తే అది కచ్చితంగా మరో బ్లాక్‌బస్టర్ అవుతుందని భావిస్తున్నారు. ఇక ప్రభాస్‌కు సంబంధించి మరో వార్త కూడా నెట్టింట చక్కర్లు కొడుతోంది. స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్  త్వరలోనే ప్రభాస్‌తో ఓ సినిమా ప్లాన్ చేశారట. భారీ బడ్జెట్ మూవీగా దీన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. మైత్రీ మూవీస్ మేకర్స్‌పై ఇది రానుందని టాక్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో లోకేశ్ కనగరాజ్ మాట్లాడుతూ.. తాను 'లియో' షూటింగ్‌తో బిజీగా ఉన్నానని.. అది పూర్తి కాగానే ప్రభాస్‌తో తీసే సినిమాపై క్లారిటీ ఇస్తానని అన్నారు. ఇక 'లియో' షూటింగ్ ఇటీవల పూర్తయిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమా నిర్మాణానంతర పనులు అయ్యాక ప్రభాస్ ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ'లో ప్రభాస్ నటిస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్‌తో కలిసి 'సలార్' చేస్తున్నారు. వీటికి సంబంధించిన వీడియోలు సందడి చేశాయి. వీటితో పాటు సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' మూవీకి ఓకే చెప్పిన విషయం తెలిసిందే.

మనం సినిమా
manamcinema

# ధనుష్‌కు జోడీగా బుట్టబొమ్మ




డీ50 కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్  ప్రస్తుతం అరుణ్ మథేశ్వరన్ డైరెక్షన్‌లో కెప్టెన్ మిల్లర్  చేస్తున్నాడని తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. ఇప్పటివరకు హీరోగా, సింగర్‌గా అలరించిన ధనుష్ డైరెక్టర్‌గా కూడా మారాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. స్వీయ దర్శకత్వంలో డీ50వ సినిమా చేస్తున్నాడు. ఇటీవలే డీ50 షూటింగ్ షురూ అయింది. ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తూ.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. ధనుష్ ఇందులో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. కాగా ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్ రోల్లో ఎవరు కనిపించబోతున్నారనే దానిపై ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటకు వచ్చింది. డీ50లో బుట్టబొమ్మ ఫేం అనిఖా సురేంద్రన్ హీరోయిన్‌గా నటించనుంది. చైల్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన అనిఖా సురేంద్రన్ తక్కువ టైంలోనే ధనుష్ లాంటి స్టార్ హీరోతో కలిసి నటించే ఛాన్స్ కొట్టేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరి అనిఖా సురేంద్రన్ ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నది తెలియాల్సి ఉంది. అనిఖా సురేంద్రన్ ప్రస్తుతం మలయాళంలో దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్ పోషిస్తోన్న కింగ్ ఆఫ్ కోట చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. మరో మలయాళ సినిమాతోపాటు రెండు తమిళ సినిమాలు కూడా చేస్తోంది.



# మ్యూజిక్ లవర్స్ గెట్ రెడీ..

## ఏఆర్ రెహమాన్ పొన్నియన్ సెల్వన్ అప్‌డేట్

మణిరత్నం -ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ కాంబినేషన్లో సినిమా వస్తుందంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన పొన్నియన్ సెల్వన్ ఫ్రాంఛైజీ ప్రాజెక్టులు మ్యూజికల్ హిట్స్గా నిలిచాయి. కాగా ఏఆర్ రెహమాన్ ప్రస్తుతం ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన-రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమాకు సంగీతం అందిస్తున్నాడని తెలిసిందే. ఇదిలా ఉంటే తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అందించాడు. పొన్నియన్ సెల్వన్ ఒరిజినల్ సౌండ్ ట్రాక్ పార్టు ఏను త్వరలోనే విడుదల చేస్తున్నట్టు తెలియజేశాడు. అయితే ఏ రోజు అనేది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేశాడు.

# రవితేజ టైగర్ నాగేశ్వరరావు విడుదలపై పుకార్లు..

## మేకర్స్ క్లారిటీ

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి టైగర్ నాగేశ్వర రావు. పాన్ ఇండియా సినిమాగా వస్తున్న ఈ చిత్రానికి వంశీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన టైగర్ నాగేశ్వర్ రావు లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీ విడుదల వాయిదా పడుతుందంటూ పుకార్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. టైగర్ నాగేశ్వరరావు అక్టోబర్ 20న విడుదల కావడం లేదంటూ.. నిరాధారమైన పుకార్లు వస్తున్నాయి. ఇలాంటి పుకార్లను నమ్మొద్దు. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని అందించేందుకు చాలా కష్టపడుతున్నాం. సినిమా ముందుగా అనుకున్న తేదీనే రిలీజ్ కానుందని తెలియజేస్తూ.. మేకర్స్ నోట్ విడుదల చేశారు. ఈ చిత్రంలో రేణూదేశాయ్ హేమలత లవణం రోల్లో నటిస్తోంది. 1970స్ కాలంలో స్టూవర్టుపురంలో పాపులర్ దొంగగా పేరు గాంచిన టైగర్ నాగేశ్వరరావు జీవిత కథ నేపథ్యంలో టైగర్ నాగేశ్వరరావు తెరకెక్కుతుంది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.